
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శుక్రవారం 10 మే 2024 5



ఇదీ యువగళం..




కుర్రాళ్లోయ్.. కుర్రాళ్లు..
వెర్రెక్కి ఉన్నోళ్లు..
కళ్లాలే లేనోళ్లు.. హద్దులేవి
లేనివాళ్లు.. ఆవేశం
ఉన్నవాళ్లు.. గతమును
పూడ్చేది వీళ్లు.. చరితను
మార్చేది వీళ్లు.. కథలై
నిలిచేది వీళ్లు.. కలలకు
పందిళ్లు వీళ్లు.. వీళ్లేనోయ్ నేటి
మొనగాళ్లు.. ప్రస్తుత ఎన్నికలకు ఈ పాట అతికినట్టు సరిపోతోంది. ఎందుకంటే ఈ రాష్ట్ర భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంది.. ఈ ఎన్నికల మలుపు తిప్పేది.. గెలుపు వాకిట నిలిపేది యువతే.. ప్రస్తుతం వారి ఓటు కీలకం కానుంది.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లెక్కలు తీస్తే ఎంత కీలకమో అర్థమైంది.. ప్రస్తుతం మూడో వంతు ఓటర్లు వారే ఉన్నారు. కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంటుల పరిధిలో మొత్తం 47.81 లక్షల మంది ఉన్నారు.. ఈ సంఖ్యలో 9.31 లక్షలు యువ ఓటర్లే.. వీరిలో తొలి ఓటు వేసేవారు అధికంగానే ఉన్నారు.. ఈ సమయంలో ఎవరు ఎటు వైపు ఉన్నారనేది అభ్యర్థులకు అంతుచిక్కని ప్రశ్న.. ముఖ్యంగా యువత మనసులో ఏముందో తెలుసుకునేందుకు 18 నుంచి 29 ఏళ్ల మధ్య ఉన్న యువతను ప్రశ్నిస్తే.. మార్పు రావాలి.. కావాలి అంటున్నారు..



# చరితను.. మార్చేది వీళ్లు!

# యువతరం ఓటెటో.. 2024 తీర్పటు!

- మరో మూడు రోజులు..72 గంటల్లో ఓటరు తీర్పు
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యువతరం ఓట్లే కీలకం
- ఈ దఫా తొలిసారి ఓటుహక్కు కలిగినది లక్ష మందిపైనే
- కాకినాడ జిల్లాలో 52 వేలు, తూ.గో.జీ 40 వేలు, కోనసీమ 36 వేలు
- మొత్తం ఓటర్లు 47.81 లక్షలు... యువత 9.31 లక్షలకుపైగా
- ఈసారి నిర్ణయాత్మక శక్తి యువతరమే
- జగన్ సర్కారులో నిలువునా దగాపడ్డ యువత
- యువతకు కూటమి మేనిఫెస్టోలో పట్టం




(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఓటంటే వజ్రాయుధం.. ప్రజల తలరాతలు మార్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి లభించే ఒకే ఒక్క అవకాశం.. అధికారం అండతో చెలరేగే నేతల ఆటకట్టించే పాశుపతాస్త్రం.. ధర్మాన్ని కాపాడే ఏ ఒక్క అవకాశాన్ని ఎవరూ వదులుకోకూడదు. ఓటు కూడా అలాంటి ఒక్క అవకాశమే. అలాంటి అవకాశం ఐదేళ్ల తర్వాత మళ్లీ వస్తోంది. మరో మూడు రోజులు.. 72 గంటల్లో అసెంబ్లీ ఎన్నికల ఓటు వేసే సువర్ణావకాశం లభిస్తోంది. ఈనేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ దఫా ఎన్నికల్లో యువతరం ఓటు అత్యంత కీలకం కాబోతోంది. జిల్లాలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా అత్యధికంగా ఉన్న మహిళా ఓటర్లే కీలక నిర్ణేతలుగా మారుతున్నారు. కానీ ఈసారి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్న యువత సైతం అత్యంత కీలకంగా మారనున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లోని (నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం సహా) 22 నియోజకవర్గాల్లో 47.81, లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అంటే కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంటు పరిధిలోని ఓటర్లు వీరు. వీరిలో 1,29,920 మంది వరకు తొలిసారి ఓటు అవకాశం దక్కించుకున్నారు. వీరిలో కాకినాడ జిల్లాలో 52 వేలు, తూర్పుగోదావరి జిల్లాలో 40,509, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 37,411 మంది యువ ఓటర్లు ఉన్నారు. వీరంతా తొలిసారి తమ ఓటు హక్కుతో తీర్పు నివ్వనున్నారు. వీరంతా ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తిగా మారింది. అటు ఉమ్మడి జిల్లాలో మొత్తం ఓటర్లలో 18 నుంచి 29 యువ ఓటర్లు 9.31 లక్షల మంది వరకు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సరైన ప్రభుత్వాన్ని ఎంచుకునే అంశంలో వీరి పాత్ర అత్యంత కీలకంగా మారనుంది.



అయితే ఈ దఫా యువతరం ఓటు ఎవరికి అనేది అనేక ఆకాంక్షలతో ముడిపడి ఉంది. గత ఎన్నికల సమ యంలో ఏటా జాబ్ క్యాలెండర్, డీఎస్సీ, పారిశ్రామిక రంగంలో అద్భుత ఉపాధి అవకాశాలు అంటూ జగన్ సర్కారు నమ్మించి ఆనక అధికారంలోకి వచ్చాక యువతను నిలువునా వంచించింది. దీంతో వారంతా వైసీపీ సర్కారుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహంగా ఉన్నారు. ఐదేళ్లుగా జాబ్ నోటిఫికేషన్ల నుంచి డీఎస్సీ, ఇతర పోస్టుల వరకు ఏవీ భర్తీ చేయకుండా యువతరాన్ని నట్టేట ముంచారనే అభిప్రాయం వీరిలో వ్యక్తమ వుతోంది. కొత్త పరిశ్రమలు రాక, ఉన్నవాటిని బెదిరించి తరిమేశారన్న ఆగ్రహావేశాలు ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా యువతరాన్ని కుదిపేస్తున్నాయి. ఇదే సరైన ప్రభుత్వాన్ని ఎంచుకోవాలన్న ఆకాంక్ష వైపు నడిపిస్తోంది. జిల్లాలో గడచిన కొన్ని వారాలుగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ల పర్యటనలో యువత ఎక్కడికక్కడ ప్లకార్డులు పట్టుకుని జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాలు కావాలంటూ తమ ఆవేదన వ్యక్తం చేసిన తీరు త్వరలో జరగనున్న యువతరం ఓట్ల గమ్యమేటో చాటినట్టయింది. వీరి ఆకాంక్షలకు తగ్గట్టుగానే టీడీపీ కూటమి మేనిఫెస్టోలో ఏటా నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీ.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పన, డీఎస్సీ నోటిఫికేషన్ అనే అంశాలపై తమ పాలనా అజెండాకు రూపకల్పన చేసి యువతరానికి పట్టం కట్టినట్టయింది. యువత ఓట్లు.. తొలి ఓటు వేయబోతున్న టీనేజర్ల ఓట్లు ఎటువెళతాయోనన్న ఆందోళన వైసీపీలో కొట్టొచ్చినట్టు కనబడుతోంది. యువత ఓట్లకు గాలం వేసేందుకు వైసీపీ కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

## ఐదేళ్లూ.. ఉపాధి ఉఫ్..

- చదువుకున్నా ఉపాధి లేదు... ఐదేళ్లూ నిర్వీర్యం
- ఒక్క ఐటీ ఉద్యోగమూ రాలేదు
- సాఫ్ట్‌వేర్ కొలువుకు బెంగళూరు, హైదరాబాద్
- విభజిత రాష్ట్రంలో ఐటీ కంపెనీల మాటే లేదు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

యువత ఆకాంక్ష ఒకటే.. ఉద్యోగం.. వారి కోరిక ఒకటే.. ఉపాధి.. ఐదేళ్లుగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూపులతోనే కాలం గడిచిపోయింది.సర్కారు కొలువులకు ప్రకటనలు లేవు. చదివినా నయాపైసా ఉపయోగం లేదు. ఐటీ చదివిన పిల్లల పరిస్థితి మరీ దారుణంగా మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్కటంటే ఒక్కటీ చెప్పుకోదగిన ఐటీ కంపెనీ రాష్ట్రానికి రాలేదు. చంద్రబాబు హయాంలో వచ్చిన ఐటీ కంపెనీలు సైతం మూతబడ్డాయి. హైదరాబాద్‌లో చంద్రబాబు నిర్మించిన హైటెక్ సిటీని తలచుకుంటూ యువత కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు అనేకం. ఐటీ చదివిన పిల్లలు కొలువుల కోసం డిగ్రీ సర్టిఫికెట్లు బ్యాగులో పెట్టుకొని పొట్ట చేతపట్టుకొని బెంగళూరు, హైదరాబాద్‌కి వలస వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. ఉన్నతస్థాయి ఉద్యోగాలకు యువత కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతోంది. ఇంటి నుంచి డబ్బులు పంపించమని అడగడానికి డిగ్రీలు అడ్డొచ్చి నలిగిపోతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెగా డీఎస్సీ అంటూ సర్కారు దగా చేసింది. మరో వైపు పీజీలు చదివిన వాళ్లతోనూ జగన్ సర్కారు బంతాట ఆడుకొంది. షాపింగ్ మాల్స్, హోటళ్లు తదితర ప్రైవేటు ఉద్యోగాలు నెలకు రూ.10 వేల జీతంతో చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది.దీంతో యువత విసిగిపోయింది. తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ యువకులు 'ఫ్యాను' అంటే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ చదువులకు తగిన ఉపాధి చూపించే పాలకులు కావాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో ఎప్పుడూ ఈ ఐదేళ్ల మాదిరి దుస్థితి అనుభవించలేదని వాపోతున్నారు. కాస్త అటూఇటూ అయినా సర్కారీ కొలువులకు నోటిఫికేషన్లు వచ్చేవి.. ఐటీ చదివిన పిల్లలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు రాష్ట్రంలోనే దక్కేవని గుర్తు చేసుకుంటున్నారు. మరో వైపు చంద్రబాబు తీసుకొచ్చిన నైపుణ్య శిక్షణ (స్కిల్ డెవలప్ మెంట్) పడకేసింది.చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు నైపుణ్య శిక్షణ ఏర్పాటుచేసి వేలాది మంది వివిధ చేతివృత్తులు, ఉత్పత్తుల తయారీలో తర్ఫీదు ఇచ్చేవారు.యువతకు ఉపాధి లభించేది. అందువల్ల మళ్లీ అలాంటి రోజులు రావాలని యువత కోరుకుంటున్నారు. తొలిసారి ఓటు వేసే కొందరు తమ ఓటు రద్దుగా పోకూడదని, ఈ రాష్ట్రానికి మళ్లీ అన్యాయం జరగకూడదని ఆకాంక్షిస్తున్నారు.

### సమాజంలో మార్పు తెచ్చే నేతకే ఓటు



సమాజంలో మార్పు తెచ్చే నాయకుడికే నా తొలి ఓటు. చదువు పూర్తయినా యువతకు ఉద్యోగాలు లభించడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలి. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు తేవాలి. సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధిచేయాలి.
- సంగన ప్రియ, బీటెక్ , పిఠాపురం

### ఉద్యోగావకాశాలకు..పక్క రాష్ట్రం వెళ్లా..



నా పేరు మౌనిక. గతేడాది ఇంజనీరింగ్ పూర్తిచేశా. ప్లేస్‌మెంట్లు లేక పక్క రాష్ట్రానికి శిక్షణకు వెళ్లా. అక్కడే ఉద్యోగాన్వేషణలో ఉన్నా.మన రాష్ట్రంలో నాలా చదువుకున్న వారికి ఉద్యోగావకాశాలు ఎక్కడు ఉన్నాయ్.. నాలో ఎంతో మంది పక్క రాష్ట్రంలో ఉంటున్నారు.. నా పేరు లహరిక.. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్నా. నాకంటే ముందు చదువుకున్న వారికి కూడా ఉద్యోగాలు లేవని తెలిసి బాధేసింది. చదువుకున్న వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు హామీ ఇచ్చింది టీడీపీయే. ఉద్యోగావకాశాలు కల్పించే వారినే ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది. - జి.మౌనిక, జి.లహరిక, అక్కాచెల్లెళ్లు, అమలాపురం

### భవిష్యత్తుకు భరోసా ఇచ్చేవారికే ఓటు



భవిష్యత్తుకు భరోసా కల్పించే వారికే నా ఓటేస్తా. ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రానికి ఆదాయం వచ్చే మార్గాలపై దృష్టి పెట్టాలి.ప్రజాప్రతినిధులు తప్పు చేస్తే శిక్షించేందుకు స్వతంత్ర వ్యవస్థ ఉండాలి.
- గుండారపు శ్యామ్, డిగ్రీ విద్యార్థి, చిట్టోడితోట, పిఠాపురం

### నా తొలి ఓటు.. మంచివ్యక్తికే..



సార్వత్రిక ఎన్నికల్లో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నా. నా ఓటు యువతకు ఉపాధి ఎవరైతే కల్పిస్తానంటారో వారికే వేస్తా. మంచి వ్యక్తిత్వం కలిగి ఉన్న నాయకుడు కావాల నేది నా ఆశ. తొలి ఓటు కాబట్టి ఓటు గుర్తుండిపోయేలా వేస్తా.
- గోపల విజయరాణి, తాడిమళ్ల, నిడదవోలు మండలం

### ఉపాధి కల్పించేవారికే ఓటు..



ఉచితాలేకాకుండా అభివృద్ధి చేసేవారికే ఓటువేయాలి. కేవలం ఉచిత పథకాలపై ఆధారపడితే పరాన్నజీవులుగా మారిపోతాం. ఉచిత పథకాలు ఆర్థికాభివృద్ధికి అవరోధం. ఉపాధి మార్గాల ద్వారానే అభివృద్ధి సాధ్యం.ఉపాధి కల్పించే వారికే నా ఓటు.
- నిమ్మకాయల రామ్‌చరణ్, ఇంజనీరింగ్, ముమ్మిడివరం

### సమాజంలో మార్పు రావాలి



అవినీతిరహిత పాలన అందించే వారినే పాలకులుగా ఎన్నుకోవాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం.నోటుకు ఓటు అమ్ముకుంటే ప్రశ్నించేతత్వాన్ని కోల్పోతాం. దీని వల్ల పాలకుల్లో అవినీతి పెరుగుతుంది. ఓటర్లలో మార్పు వస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది.
- మట్టా విజయ, బీకాం విద్యార్థిని, ముమ్మిడివరం

### సంపదను మనమే సృష్టించుకోవాలి



మన సంపద మనమే సృష్టించుకునే దిశలో ఉండాలి.పాలకులు స్కిల్ డెవలప్ మెంట్ హబ్‌లు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలి. యువతరం ఉపాధి కల్పనకు కృషి చేసే వ్యక్తికే నా ఓటు వేస్తా. ఎవరు వచ్చినా యువతకు ఏదో ఒకటి చేయాలి.
- కదలి త్రిషాభవానీ, బీకాం, రాజుపాలెం, ముమ్మిడివరం

### వైసీపీ పాలనలో అంతా నిరుద్యోగులే..



వైసీపీ పాలనలో కంపెనీలు రాక చదువుకున్న యువత అంతా నిరుద్యోగులుగా మారారు. డిగ్రీ చదివి ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నా.ఏ ప్రభుత్వం వచ్చినా యువతకు ఉపాధి కల్పించి తమ కాళ్ల మీద తాము నిలబడేలా ప్రోత్సహించాలి.
- కమ్మండి సాయిభగవాన్, మల్లేపల్లి, గండేపల్లి మండలం

### సమాజంలో మార్పు తెచ్చే నేతకే ఓటు



సమాజ శ్రేయస్సుకు పాటుపడే వ్యక్తిని ఎన్నుకోవాలి.నిజాయితీగా ఓటు వేసి నీతిమంతులను ఎన్నుకుంటే సమాజానికి మేలు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తినే ఎన్నుకోవాలి. తద్వారా సుపరిపాలన సాధ్యమవుతుంది.
- విళ్ల శ్రీరేణుక, ఎంబీఏ విద్యార్థి, ముమ్మిడివరం

# జిల్లాలో 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు

## జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ, మే 9 : సార్వత్రిక ఎన్నికల 2024కు సంబంధించి జిల్లాలో 21 మండలాల్లో 30 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత తెలిపారు. ప్రతి మండలానికి ఒక మోడల్ పోలింగ్ కేంద్రాన్ని, ప్రతి నియోజకవర్గ పరిధిలో పత్యేకంగా ఒక మహిళా పోలింగ్ కేంద్రాన్ని, పార్లమెంట్ పరిధిలో రెండు యువజన ఓటరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ రెండు కేంద్రాలు ఒకటి రాజమహేంద్రవరం, మరొకటి కొవ్వూరులో ఏర్పాటు చేశామన్నారు. అనపర్తి నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల పీఎస్‌లు 7,83,127, 187 ,మహిళా పోలింగ్ కేంద్రం 86 గుర్తించడం జరిగిందన్నారు. రాజానగరంలో 20, 114, 147 మోడల్ పోలింగ్ కేంద్రాలు ,మహిళా పోలింగ్ కేంద్రం 145, దివ్యాంగ ఓటర్లకు పిఎస్ 63, రాజమహేంద్రవరం సిటీలో మోడల్ పోలింగ్ కేంద్రాలు పీఎస్ 100, యువజన ఓటర్లకు పీఎస్ 32, మహిళా పోలింగ్ కేంద్రం 105 , రూరల్‌లో మోడల్ పోలింగ్ కేంద్రాలు 133, 186, 191, మహిళా పోలింగ్ కేంద్రం పీఎస్ 31 , దివ్యాంగ ఓటర్ల కోసం 236 , కొవ్వూరులో మోడల్ పోలింగ్ కేంద్రాలు 22, 74, 115 , యువజన ఓటర్లకు పిఎస్ 73 ,మహిళల పోలింగ్ కేంద్రం పీఎస్ 149, నిడదవోలు మోడల్ పోలింగ్ కేంద్రాలు 33, 109, 172, మహిళా పోలింగ్ కేంద్రం పిఎస్ 43 ,గోపాలపురంలో మోడల్ పోలింగ్ కేంద్రాలు 29, 60, 171, 196, మహిళా పోలింగ్ కేంద్రం 239 లను ఏర్పాటు చేశామని మాధవీలత తెలిపారు.

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం జిల్లా ఎన్నికల అధికారులు,ఎస్పీ తోను వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఎన్నికల అధికారిణి డాక్టర్ కే మాధవీలత, జిల్లా ఎస్పీ జగదీష్, డీఆర్వో జి.నరసింహులు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఎన్నిలక పోలింగ్ ఏర్పాట్లు, ఓటరు స్లిప్‌ల పంపిణీ, ఈవీఎం యూనిట్ల నిర్వహణ తదితర అంశాలపై పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎన్నికల అధికారిణి డాక్టర్ కే మాధవీలత, జిల్లా ఎస్పీ జగదీష్‌లు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ఆర్వోలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిచారు. ఈ నెల 11న పోలింగ్ సిబ్బంది నిర్వహించాల్సిన 3వ ర్యాండమైజేషన్, 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు , పోలింగ్‌కు 72 గంటల ముందు నిర్వహించాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికలకు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పోలీస్ బందోబస్తు , భద్రత ఏర్పాట్లపై ఎన్నికల పరిశీలకులతో సూక్ష్మస్థాయి ప్రణాళికపై చర్చించామని ఎస్పీ తెలిపారు.

# ఆ రెండు రోజులే కీలకం

## 13న ఎన్నికల పోలింగ్ - ముమ్మర ప్రచారం

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికలకు ఇక రెండు రోజులే గడువు ఉంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ మేరకు 11వ తేదీ రాత్రి, 12వ తేదీ రాత్రే మరింత కీలకంగా మారనుంది. ఎక్కడ సమస్య ఆ రెండు రాత్రులు చక్కబెట్టుకుంటారు. ప్రస్తుతం జిల్లాలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మంచి జోష్ మీద ఉంది. అధికార వైసీపీ మీద తీవ్ర వ్యతిరేక ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు ఈ సారి కూటమి వైపు మొగ్గుచూపుతున్నారు.కాంగ్రెస్ తన బలాన్ని కొంతైనా పెంచుకోవాలనే ప్రయత్నంతో ప్రచార జోరు పెంచింది. ఇప్పటికే జిల్లాలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయడానికి పోటెత్తిన సంగతి తెలిసిందే. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే 15,324 మంది బ్యాలెట్ ఓటు వినియోగించుకున్నారు. వారిలో 80శాతానికి పైగా కూటమికి పడినట్టు ప్రచారం జరుగుతోంది. ఇక జిల్లాలో మొత్తం 95 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో బలాబలాలు నిరూపించుకోనున్నారు. రాజమండ్రి పార్లమెంట్ బరిలో 12 మంది ఉన్నారు. ఏడు అసెంబ్లీల బరిలో 83 నిలిచారు. జిల్లాలో మొత్తం 16,23,149 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 8,30,735 మంది, పురుషులు 7,92,317 మంది ఉన్నారు.ఇతరులు 97 మంది ఉన్నారు.వీరిలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు, హోం ఓటింగ్‌ను మినహాయిస్తే మిగతా వారంతా ఓటు వేయవలసి ఉంది. వీరిలో కొత్తగా ఓటు హక్కుపొందిన 18ఏళ్ల నుంచి 19ఏళ్ల వయస్సు ఉన్నవారు 40,509 మంది ఉన్నారు.

### రేపటితో ప్రచారం ముగింపు : మాధవీలత

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు బుధవారం సాయంత్రం 6 గంటల వరకే ఉం దని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. ఈ మేరకు గురువారం రాత్రి ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ఎటువంటి ఎన్నికల ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. మే 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందన్నారు. 12,13వ తేదీల్లో పత్రికా ప్రకటనలకు కచ్చితంగాఅనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

## నేడు పవన్ రోడ్ షో

7

## యువతకు లక్ష ఉద్యోగాలు

ఎన్ఆర్ఐ టీడీపీ సమావేశంలో శివాజీ

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా
శుక్రవారం 10 మే 2024 6




యువత ఆలోచనా విధానం ప్రగతిశీలంగా ఉంది. వారు ఉచిత పథకాలకు ఆకర్షితులవడం లేదు. ఉపాధి కావాలంటున్నారు..ఉద్యోగాలు కావాలంటున్నారు..పరిశ్రమలు నెలకొల్పాల్సిన అవసరం ఉందంటున్నారు. తాత్కాలిక ప్రయోజనాలు కన్నా శాశ్వతంగా తమ బతుకులు బాగుపడాలని కోరుకుంటున్నారు..

వారు ఏమనుకుంటున్నారో వారి మాటల్లోనే..

## నిస్వార్థ నాయకుడు కావాలి



నిస్వార్థంగా ప్రజలకు సేవచేసే నాయకుడు కావాలి. ఎటువంటి క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్‌లేని నాయకుడు అయితే ప్రజలకు చక్కని పరిపాలనందించగలడు. నిరుద్యోగుల సమస్యలు తీరుస్తూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలి. నేను వేయబోయే మొదటి ఓటును అటువంటి నాయకుడిని ట్యూన్ చేసుకుని వేయాలనుకుంటున్నాను.

**ముమ్మితి లతాశ్రీ, కాకినాడ నగరం**

## మంచి చేసే నాయకుడికే ఓటు



నేను ఓటు నమోదు చేసుకున్న తర్వాత వేయబోయే తొలి ఓటు ఒక ఇంజనీరింగ్ విద్యార్థిగా ప్రస్తుత రాజకీయాలపై నాకు కొంచెం అవగాహన ఉంది. కాబట్టి రాష్ట్రానికి మంచి చేస్తారనుకునే నాయకుడికే ఓటు వేయాలనుకుంటున్నా. గత రాజకీయాలకు ప్రస్తుత రాజకీయాలకు చాలా తేడా కనిపిస్తుంది. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజలకు మంచి చేసే నాయకుడికి మాత్రమే ఓటు వేస్తాను.

**దేవారపు రాజేష్, కాకినాడ నగరం**

## యువతకు అవకాశం ఇవ్వాలి



వారసత్వ రాజకీయాలకు స్వస్తిపలికి యువతకు అవకాశం ఇవ్వాలి. ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటువేయాలి. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైనా విద్య వైద్యం అందేలా చర్యలు చేపట్టాలి. రైతులకు సాగునీరు అందేలా గ్రామాల్లో చెరువులు తవ్వించాలి. నా తొలి ఓటు విజన్ ఉన్న నాయకుడికే. మంచి నాయకుడే మంచి పరిపాలన అందిస్తాడనే పూర్తి నమ్మకం నాకుంది. అలాంటి నాయకుడినే నేను ఎన్నుకుంటా..

**యగదాసు పావని, బలరామపురం, రౌతులపూడి**

## ఉద్యోగ, ఉపాధి కల్పనకే ఓటు



విద్య, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిని ఎన్నుకోవాలని ఉంది. ఉద్యోగాల కోసం యువత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఆ నగరాలకు ధీటుగా మన రాష్ట్రంలోనే ఉద్యోగ, ఉపాధి కల్పన చేసే నేతకు నా తొలి ఓటు వేయాలని నిర్ణయించుకున్నా. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. ఆ సమస్యను పరిష్కరించే నాయకుడినే ఎన్నుకోవాలి..

**- రామకుర్తి చంద్ర సిద్ధార్థ, గొల్లప్రోలు**

## యువతపై దృష్టి సారించాలి



తొలిసారి ఓటు వేయబోతున్నా. విజయవాడలో బీటెక్ సెకండియర్ చదువుతున్న నేను ఓటు వేసేందుకు వేమగిరి వచ్చాను. ఏ ప్రభుత్వాలైనా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలి. పరిశ్రమలు రావాలి. అభివృద్ధితోపాటు అన్నివర్గాల ప్రజలకు మేలు జరగాలి. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఏ పదవి లేకుండానే రైతుల సంక్షేమంకోసం పాటుపడ్డారు. అలాంటి నాయకులకు నా ప్రాధాన్యం.

**సూరపురెడ్డి లిఖితగోపాల్, వేమగిరి, కడియం మండలం**

## అభివృద్ధికే నా ఓటు



మొదటిసారి ఓటు వేయబోతున్నా. పార్టీలు, కులాలు ముఖ్యం కాదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. తద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్రాన్ని నిజాయితీగా అభివృద్ధి చేసేవారికే నా ఓటు. యువత దృష్టి అంతా ఉద్యోగాలు, ఉపాధి కల్పన సాధించే నాయకుడు ఎవరనే దానిపై ఉండాలి. ఏ పార్టీ అయినా అటువంటి వారికే ఓటు వేయాలి.. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది.

**గణేశుల వీరగంగారామ్ ధనుష్, ఇంజనీరింగ్ విద్యార్థి, ముమ్మిడివరం**

## భవిష్యత్తుకు బాట వేసే నేత కావాలి



నేను తొలిసారి ఓటెయ్యబోతున్నా. యువత కలలను సాకారం చేసేలా పాలకులు ప్రాజెక్టులు, ఉపాధి వనరులు కల్పించాలి. ఉపాధి కల్పనకు ప్రణాళికలు రూపొందించాలి. సంక్షేమం పేరుతో ప్రజలకు డబ్బులు పంచడం సరికాదు. యువశక్తిని వినియోగించుకునేలా భావితరాలకు బంగారుబాట వేసే వారికే నా ఓటు వేస్తాను. యువత అంతా అభివృద్ధికి బాటలు వేసే నాయకుడినే ఎన్నుకోవాలి..

**గనిశెట్టి శివభరత్, గొల్లవిల్లి, ఉప్పలగుప్తం మండలం**

## భవిష్యత్తు కోసం ఓటేస్తా



చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది పడుతున్న బాధలను కళ్లారా చూశా. సొంత రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు ఏ ప్రభుత్వం కల్పించగలదో మాకు తెలుసు. నిరుద్యోగులు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తొలిసారి ఓటేస్తా. ఉన్న ప్రాంతంలో ఉద్యోగ కల్పన జరిగితే అన్ని కుటుంబాలు ఆనందంగా ఉంటాయి. పొరుగు రాష్ట్రాల్లో ఉద్యోగం ఎంత కష్టమో తెలుసు..

**పెద్దిరెడ్డి లక్ష్మణేష్, అమలాపురం**

## ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలి



నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పించాలి. తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందడంతోపాటు నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయి. నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నా. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాలు కల్పించడంతోపాటు అభివృద్ధి, సంక్షేమం అందించే పార్టీకే నా ఓటు. నా దృష్టి భవిష్యత్తుపైనే ఉంది. యువతకు భవిష్యత్తు కల్పించే నాయకుడిపైనే ఉంది.

**వాస్యూరి పవన్‌ఈశ్వరుడు, లంకలగన్నవరం, పి.గన్నవరం**

## యువత నిర్వీర్యమవుతోంది..



లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కళాశాలల్లో డిగ్రీలు, ఇంజనీరింగ్, బిజినెస్ మేనేజిమెంట్ చదువులు పూర్తిచేస్తున్నా బయటకు వచ్చాక తగిన ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలుకానీ కల్పించే ఆలోచన ప్రభుత్వం చేయకపోవడంతో యువత నిర్వీర్యమైంది. డిగ్రీల పట్టాలు చేతబట్టి ఏళ్లు గడుస్తున్నా కనుచూపుమేరలో యువత ఆశలు ఫలించే అవకాశాలు లేవు. ఇది ముమ్మాటికీ పాలకప్రభుత్వాల వైఫల్యమే. రానున్న ప్రభుత్వాలు ఈ విషయంలో సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి

**యరజర్ల విజయకుమార్, ప్రైవేట్ ఉద్యోగి, వేట్లపాలెం, సామర్లకోట మండలం**

కార్పొరేషన్(కాకినాడ)/ రౌతులపూడి/ గొల్లప్రోలు/ ముమ్మిడివరం/ ఉప్పలగుప్తం/అమలాపురం/పిగన్నవరం/సామర్లకోట




లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగి కోనసీమ చరిత్రలో నిలిచేలా చిరస్మరణీయ అభివృద్ధిని అందించారు. ఎన్నో కీలక ప్రాజెక్టుల సాధనకు ఆయన చేసిన కృషి కోనసీమ ప్రజల మదిలో ఇప్పటికీ మెదులుతూనే ఉంది. తీర ప్రాంత మత్స్యకార గ్రామాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేసి వారు నిత్యం ఎదుర్కొనే ఎన్నో సమస్యలను పరిష్కరించారు. ఆయన అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరి నోటా ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటాయి. అటువంటి స్ఫూర్తి ప్రదాత బాలయోగి లోక్‌సభ స్పీకర్ హోదాలో 2002 మార్చి 3న కృష్ణా జిల్లా కొవ్వాడలంక వద్ద హెలికాప్టర్ కూలిన దుర్ఘటనలో మృత్యువాతపడ్డారు. అయినప్పటికీ ఆయన సాధించిన ప్రాజెక్టులు ఆయన రూపంలో కోనసీమవాసులకు నిత్యం దర్శనమిస్తూనే ఉంటాయి.

● అమలాపురం రూరల్

# కోనసీమ అభివృద్ధి ప్రదాత

## జీఎంసీ బాలయోగి

### ఎన్నో పనులు..ఎన్నో ప్రాజెక్టులు



యానాం-ఎదుర్లంక వంతెన

చమురు, సహజ వాయువులు పుష్కలంగా ఉండే కోనసీమలో గ్యాస్ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి వేలాది మందికి ఉపాధి కల్పించారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలతో పాటు ఫ్యాషన్ టెక్నాలజీ ద్వారా కోనసీమ వ్యాప్తంగా వేల మంది మహిళలకు శిక్షణ ఇప్పించారు. తాగునీటి పథకాలను మంజూరు చేయించి ప్రజల దాహార్తి తీర్చారు. ఇలా కోనసీమలో తన ముద్రతో ఉండే ఎన్నో అభివృద్ధి పథకాలను ఆయన ప్రారంభించి ఇక్కడి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారు. ఆయన మరణానంతరం బాలయోగి ఘాట్, స్టేడియం నిర్మించారు. ఆ చెంతనే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించి ఎన్నో భవనాల నిర్మాణం చేపట్టారు. వాటిలోనే వేలాది మంది మహిళలు, నిరుద్యోగులు, వివిధ రకాల శిక్షణలు పూర్తి చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. అమలాపురంలోని ఫ్యాషన్ టెక్నాలజీ కేంద్రాన్ని అప్పట్లో పలు పర్యాయాలు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి.. వాటి అభివృద్ధి కోసం ఎన్నో చర్యలు తీసుకున్నారు. నేడు ఆ భవన సముదాయమే జిల్లా కేంద్రమైన అమలాపురంలో కలెక్టరేట్‌గా మారింది. ఇక ఆర్డీవో కార్యాలయాన్ని ఢిల్లీలో పార్లమెంటు భవనం తరహాలో నిర్మించిన ఘనత కూడా ఆయనదే.




బాలయోగి హయాంలో కోనసీమ ఎంతో అభివృద్ధి చెందింది. ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, చివరకు లోక్‌సభ స్పీకర్ హోదాలో ఆయన ఈ ప్రాంతాభివృద్ధికి బంగారు బాటలు వేశారు. ముఖ్యంగా రెండో ప్రపంచ యుద్ధానంతరం తొలగించబడిన కాకినాడ-కోటిపల్లి రైల్వేలైనును పునరుద్ధరింపజేసి ఈ ప్రాంత ప్రజలకు స్పీకర్ హోదాలోనే అంకితమిచ్చారు. ఆ తర్వాత కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేస్తూనే అకాల మృత్యువాతపడ్డారు. ఈ రైల్వేలైన్ ప్రాజెక్టుకు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో కేంద్రం నుంచి సుమారు రూ.వెయ్యి కోట్లను వివిధ దశల్లో విడుదల చేయించారు. అప్పట్లో ఆ నిధులతో గౌతమి గోదావరిపై ముక్తేశ్వరం-కోటిపల్లి మధ్య వారధి నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టారు. ఇప్పటికే అమలాపురం వరకు రైల్వేలైన్‌కు భూసేకరణ పూర్తయినప్పటికీ... ఇక్కడి నుంచి నరసాపురం వరకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. రైల్వేలైన్ ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ చూపలేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నామమాత్రంగానే నిధులు విడుదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో ఒక దశలో పనులు కూడా నిలిచిపోయాయి. ఎట్టకేలకు పనులు ప్రారంభమయ్యాయి.

కామనగరువు నుంచి వెళుతున్న జాతీయ రహదారి



### 216 హైవేకు బీజం అప్పట్లోనే..

కత్తిపూడి నుంచి నరసాపురం మీదుగా కృష్ణా జిల్లా పామర్రు వరకు వెళ్లే 216 జాతీయ రహదారిని బాలయోగి హయాంలోనే అప్పట్లో కేంద్రం ప్రకటించింది. అయితే ఈ రహదారిని ప్రస్తుతం నాలుగు వరుసల రహదారిగా విస్తరిస్తున్నారు. కత్తిపూడి, కాకినాడ, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు ప్రాంతాల్లో బైపాస్ రహదారుల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. గౌతమి నదిపై ఎదుర్లంక-యానాం మధ్య వారధి నిర్మించిన బాలయోగి ఇక్కడి ప్రజలు పడవ ప్రయాణాలకు స్వస్తి పలికేలా చేశారు.

## పోలీసులకు నో ఎంట్రీ






పెద్దాపురం, మే 9: ఏ ఎన్నికలైనా ప్రశాంతగా జరగాలంటే పోలీసులలదే కీలక పాత్ర. అభ్యర్థుల ప్రచారాలు, సభలు, ర్యాలీలకు వారి అనుమతులు తప్పనిసరి. పోలింగ్ రోజు ఓటర్లు ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకునేలా బందోబస్తు నిర్వహిస్తారు. అయినప్పటికీ పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లేందుకు వారికి అనుమతి లేదు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా సాధ్యమైనంత వరకూ కేంద్రంలో ఎన్నికల అధికారే సిబ్బందితో ఆయా సమస్యను పరిష్కరించుకుంటారు. శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు ఎన్నికల అధికారి పిలిస్తే తప్ప ప్రత్యేక కారణం లేకుండా పోలీసులు బూత్ లోపలికి పోవడానికి అనుమతి లేదు. పోటీ చేసే అభ్యర్థి అయినా ఇంకా ముఖ్యమైన వ్యక్తి ఓటు వేసేందుకు వచ్చినా వారి భద్రత సిబ్బంది మాత్రం పోలింగ్ కేంద్రం బయటనే ఆగాలి. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఇబ్బంది కలిగించే ఏపని కూడా ముఖ్యమంత్రిగానీ, మంత్రులు కానీ వారి అనుచరులు కానీ చేయకూడదు. పోటీలో ఉన్న అభ్యర్థి జడ్ ప్లస్ కేటగిరీ రక్షణ ఉన్నా వారి వెంట వచ్చే సిబ్బందిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరు. మఫ్టీలో ఉన్న భద్రతా సిబ్బంది ఒకరికి మాత్రమే అనుమతి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కేబినెట్ మంత్రులు, ఉప ముఖ్యమంత్రులకు భద్రతా సిబ్బంది ఉంటారు. వారి కూడా పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లకూడదు.

### పోలింగ్ స్టేషన్‌లో ఆర్వోదే అధికారం

పదవుల్లో ఉన్నవారు పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రవర్తించకూడదు. ఎలాంటి మాటలు, సైగలు చేసినా నేరంగా పరిగణిస్తారు.. పోలింగ్ సిబ్బంది రాజకీయ నాయకులు, మంత్రుల మాటలు పట్టించుకోకుండా ఎన్నికల సంఘం ఆదేశాలను మాత్రమే అమలు చేయాలి. ఎన్నికల సంఘం అనుమతి పత్రం ఉంటేనే కేంద్రంలోకి అనుమతించాలి.

## మాక్ పోలింగ్




**పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్**

**క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ముందుకు..**

పెద్దాపురం, మే 9 : పోలింగ్ రోజు అసలైన పోలింగ్ ప్రారంభం కావడానికి 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహిస్తారు. ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో 50 ఓట్లు వేయడం ద్వారా నోటాతో సహా పోటీలోని ప్రతీ అభ్యర్థికి నమోదైన ఓట్లను నిర్ధారిస్తారు. కంట్రోల్ యూనిట్ ఎలక్ట్రానిక్ ఫలితాలు, వీవీ ప్యాట్ స్లిప్‌ల కౌంట్‌ను ఏజెంట్ల సమక్షంలో లెక్కించి చూపిస్తారు. మాక్ పోలింగ్ విజయవంతంగా నిర్వహించినట్లు సర్టిఫికెట్‌ను ప్రిసైడింగ్ అధికారి రిపోర్టులో పొందుపరుస్తారు. మాక్ పోల్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఆ డేటాను క్లియర్ చేసేందుకు కంట్రోల్ యూనిట్ (సీయూ) క్లియర్ బటన్‌ను నొక్కుతారు. మాక్ పోల్ ఓట్లను తొలగించిన తర్వాత సీయూల ఓట్లు నమోదు కాలేదన్న విషయాన్ని అక్కడి పోలింగ్ ఏజెంట్లకు ప్రదర్శించి చూపుతారు. ప్రిసైడింగ్ అధికారి అన్ని మాక్‌పోల్ స్లిప్‌లను వీవీ ప్యాట్ స్లిప్ కంపార్టుమెంట్ నుంచి బయటకు తీసి వాటిని మాక్‌పోల్ స్లిప్ అని స్టాంప్ వేస్తారు. అసలైన పోలింగ్ ప్రారంభానికి ముందు ప్రత్యేకంగా సీలు వేసిన నలుపు కవర్‌లో మాక్‌పోల్ స్లిప్పులను ఉంచి పోలింగ్ ఏజెంట్లకు చూపుతారు. మాక్‌పోల్ తర్వాత ఏజెంట్లు సమక్షంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లకు సీలు వేస్తారు. అసలు పోల్ ప్రారంభించే ముందు సీళ్లపై పోలింగ్ ఏజెంట్ల సంతకం తీసుకుంటారు.



### కుమారుడు కోసం..

80 ఏళ్ల వయసులో కూడా కుమారుడు కోసం నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి అనపర్తి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోరుతూ తమ స్వగ్రామమైన రామవరంలో మండుటెండలో రిక్షాలో తిరుగుతూ తన బిడ్డను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ● అనపర్తి



### తండ్రి కోసం..

ముమ్మిడివరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు చిన్న కుమార్తె కనుమూరి శ్రావ్య, ఆమె భర్త వెంకటసూర్యనారాయణరాజుతో కలిసి ముమ్మిడివరం మండలం లంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సలాదివారిపాలెం, కమిని, పొట్టితిప్ప, వలసల తిప్ప, కొత్తలంక గ్రామాల్లో మేనిఫెస్టోలోని సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించారు.

● ముమ్మిడివరం

## ఆ డబ్బు ఏమైనట్టు..?

పి.గన్నవరం, మే 9: పి.గన్నవరం మండలంలోని ఓ గ్రామంలో గ్రామ ముఖ్య నేత (వైసీపీ నేత) ఇంట్లో ఓటర్లకు పంచేందుకు పార్టీ పంపిన సొమ్ము మాయం అవడంపై భిన్నకథనాలు వినిపిస్తున్నాయి. సుమారుగా రూ.9.50 లక్షలు ఇంటిలో సిద్ధం చేయగా ఈనెల 8న ఉదయం నేత ఇంటికి కారులో ముగ్గురు వ్యక్తులు వచ్చి తాము ఎన్నికల తనిఖీ టీమ్‌గా పరిచయం చేసుకుని సోదాలు అనంతరం ఇంట్లో ఉంచిన రూ.9.50 లక్షలను తీసుకువెళ్లారని చెబుతున్నారు. సదరు నేతను జిల్లా కేంద్రంలోని పోలీసు ఉన్నతాధికారి వద్దకు రావాలని వారి వెంట తీసుకువెళ్లారు. కారు అమలాపురం రూరల్ మండల పరిధిలోని వై.జంక్షన్‌కు వెళ్లగానే వైసీపీ నేతను కేసు కావాలా...డబ్బు కావాలా అని భయపెట్టి అక్కడ వదిలేశారని గత రెండు రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కాగా అప్పు తెచ్చుకుని ఇంట్లో ఉంచిన సొమ్మును ఎన్నికల అధికారులు పేరుతో భయపెట్టి దొంగిలించుకు పోయారని సంబంధిత వైసీపీ నేత పోలీసులు వద్ద వాపోయినట్లు తెలిసింది. పోలీసులు కూడా ఆ వైసీపీ నేత ఇంటికి వెళ్లి పరిశీలన చేయడంతో పాటు పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను సైతం పరిశీలించినట్లు సమాచారం. అంతే కాకుండా వైసీపీ నేతలే స్వయంగా రంగంలోకి దిగి సీసీ కెమెరాలను పరిశీలన చేసి ఇదంతా చందమామ కథగా ఆపార్టీ నాయకులే అభివర్ణిస్తూ విమర్శలు చేసుకుంటున్నారు. కాగా ఆ వైసీపీ నేత పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని తెలిసింది. ఈ పరిణామంతో ఆ పార్టీ నేతలను అదే పార్టీలో పూర్తిగా నమ్మే స్థితిలో లేరని పలువురు చెప్పుకుంటున్నారు.



## గెటప్ శ్రీను ప్రచారం

అంబాజీపేట, మే 9: కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ గెటప్ శ్రీను అన్నారు. పి.గన్నవరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు మద్దతుగా పుల్లేటికుర్రులో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. సినిమా డైలాగులతో ఓటర్లను ఆకట్టుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలు, అవినీతిని ప్రజలకు వివరించారు.

## రేపటి నుంచి వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఐ.పోలవరం, మే 9: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి ఈనెల 15 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. శైవాగమ పండితుడు యనమండ్ర సత్యసీతారామశర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తొలిరోజు గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అభిషేకం, స్వామి, అమ్మవార్లను నూతన వధూవరులను చేయడం, సాయంత్రం భద్రపీఠంపై ఊరేగింపు ఉంటాయన్నారు. 12న చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు, ఎదురు సన్నాహం, ద్వాదశ ప్రదక్షిణ అనంతరం కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. మూడో రోజు సరస్వతీ హోమం, సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు, నాలుగో రోజు విశేష అభిషేకం, చండీహోమం, కళాహోమాలు, నంది వాహనంపై ఊరేగింపు, సదస్యం, పండిత సత్కారం ఉంటాయన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు

● సీతారాం ఏచూరి

కూనవరం, మే 9: రాజ్యాంగాన్ని మార్చి దేశాన్నే విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తుందని సీపీఎం ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అల్లూరిజిల్లా కూనవరంలోని పోలీస్ స్టేషన్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ప్రమాద అంచులస్థాయిలో ఉందన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి తమప్రభుత్వాన్ని కాపాడుకోవాలని చూస్తుందన్నారు. దేశ సంపదను తాకట్టు పెట్టి ప్రైవేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం బీజేపీ 400 పార్లమెంటు సీట్లు కావాలని కోరుతుందని అదే జరిగితే భారతదేశం కుల, మతాల పేరుతో విచ్ఛి న్నం కాక తప్పదన్నారు. దేశంలో 42 శాతం యువత డిగ్రీ పట్టాలు పొంది ఉన్నారని వారిప్పుడు నిరుద్యోగులుగా మారిపోయారన్నారు. దేశంలో ధరలు, నిరుద్యోగం రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. పెత్తందారుల చేతిలో దేశ సంపద ఉందన్నారు. కేవలం 22 మంది చేతిలో దేశంలోని 70 శాతం మంది జనాభా డబ్బు ఉందన్నారు. అంటే సుమారు వంద కోట్లు కేవలం 22మంది దగ్గరే ఉండడం అది బీజేపీ వారికి అండగా ఉందన్నారు. రైతు అప్పు తీసుకుంటే ఇబ్బందులు పెట్టే బ్యాంకులు బడా బాబులు అప్పులు మాత్రం మోదీ మాఫీ చేశారన్నారు. 16లక్షల కోట్ల రూపాయలు అప్పు మాఫీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేసి వారిని తమ ఆధీనంలోకి మోదీ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మోదీ మాట వినకపోతే వారిపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టి లొంగదీసుకుంటుందన్నారు. దేశంలో అవినీతి అంతం చేస్తామని చెబుతున్న బీజేపీ అవినీతిపరులు తమ పార్టీలోకి వస్తే వారు వెంటనే సత్యహరిశ్చంద్రుల్లా మారిపోతున్నారన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని, అధికారాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన తరుణం వచ్చిందన్నారు. సీపీఎం అరకు పార్లమెంటు అభ్యర్థి అప్పల నర్స, అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఛత్తీస్‌గడ్ కుంట ఎమ్మెల్యే లక్మ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, బండారు రవికుమార్, బి.వెంకట్ పాల్గొన్నారు.

## లక్ష ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు

ప్రముఖ సినీ హీరో శివాజీ


సమావేశంలో మాట్లాడుతున్న హీరో శివాజీ తదితరులు

కొవ్వూరు, మే 9: ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో వెస్ట్రన్ దేశాల్లో లక్ష ఉద్యోగాలు అందించనున్నట్టు సినీ హీరో శివాజీ చెప్పారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి ఆధ్వ ర్యంలో గురువారం రాత్రి కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ లక్ష ఉద్యోగాలు కల్పనే లక్ష్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ విదేశాల్లో తాము కల్పించేవి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కావని, ఉపాధ్యాయ, వ్యవసాయ రంగంలో ఉద్యోగాలన్నారు. అక్కడికి వెళ్లేవారికి భాషకు ఇబ్బంది లేకుండా ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో 4 నెలలు శిక్షణ అందిస్తామన్నారు. ఏపీలో జాబ్ క్యాలెండర్ మర్చిపోతున్న తరుణంలో ఎన్ఆర్ఐ టీడీపీ నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగాలు కల్పన కార్యక్రమానికి తాను వలంటీరుగా వచ్చానన్నారు. ఆసక్తి కలిగిన యువతీయువకులు ఎన్ఆర్ఐ టీడీపీ డాట్‌కామ్ స్లాష్ ఇంటర్నేషనల్ జాబ్స్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కొంతమంది ఎన్ఆర్ఐలు సమూహంగా ఏర్పడి లక్ష ఉద్యోగాలు కల్పిస్తుంటే ప్రభుత్వం ఇంకెంత చేయాలన్నారు. ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద నిలబెట్టిన ఘనుడు జగన్‌రెడ్డికి ఉద్యోగం విలువ ఏం తెలుసన్నారు. హైదరాబాద్‌లో కూర్చుని కొంతమంది డిబేట్‌లు, ఇంటర్వ్యూల పేరుతో ఏపీపై విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ కబ్జా చేశారని, లాండ్ టైటిలింగ్ చట్టం దుర్మార్గమన్నారు. వైజాగ్‌లో అపరిమిత సంపద ఉందని, అందుకే మాట్లాడితే వైజాగ్ వెళ్లిపోతానంటున్నార అన్నారు. మే 13వ తేదీతో జగన్మోహనరెడ్డి ఖాళీ అయిపోతారని, ఇకనైనా సీబీఐ కేసులపై విచారణ చేపట్టాలని న్యాయమూర్తులను దేశ పౌరుడిగా కోరుతున్నానన్నారు. మే 13 తర్వాత జగన్ లండన్ వెళ్లిపోవడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. రాజమహేంద్రవరం పార్లమెంటు కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమారుడు హితేష్ మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు రాలేదని, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయని, జాబ్ క్యాలెండర్ లేదని అన్నారు. సీబీఎన్ ఫోరం సభ్యురాలు పాతూరి సునీత మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి యువతను అన్నివిధాల మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏదీ అమలు చేయలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు చదువు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం లేదన్నారు. దీంతో హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో చాలీచాలని జీతాలతో టెలీ కాలర్స్‌గా యువత పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు ఎం.అనీల్, సతీష్, వేమూరి అరవింద్, మీడియా కోఆర్డినేటర్ దొడ్డపనేని సాగర్, సూరపనేని చిన్న, బీవీ ముత్యాలరావు, దాయన రామకృష్ణ, మద్దిపట్ల సురేష్ పాల్గొన్నారు.

## గోదావరిలో మునిగి బాలుడి మృతి


జితేంద్ర


రోదిస్తున్న బంధువులు

ఎటపాక, మే 9: గేదెల ఆచూకీ కోసం వెళ్లి గోదావరి నది దాటుతూ ప్రమాదవశాత్తూ బాలుడు గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గొమ్ముకొత్తగూడెం పంచాయతీ పండువారిగూడెం గ్రామానికి చెందిన పాయం జితేంద్రబాబు (15) తన గేదెల ఆచూకీ కోసం మరో ఇద్దరితో కలిసి నెల్లిపాక సాగునీటి ఎత్తిపోతల పథకం సమీపంలోని గోదావరి నదీ పరివాహక ప్రాంతానికి వెళ్లాడు. గేదెలు అవతలి ఒడ్డున ఉన్నట్టు ఆచూకీ తెలియడంతో ఇద్దరు గేదెల కాపరులు గోదావరి నది ఈదుకుంటూ అవతలివైపు వెళ్లారు. ఈ క్రమంలో జితేంద్రబాబు గోదావరి నది దాటే ప్రయత్నం చేశాడు. లోతు అంచనా వేయక గోదావరిలో మునిగిపోయాడు. ఇద్దరు కాపరులు రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మునిగిపోయాడు. మృతి చెందిన బాలుడు గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి కుమారుడు.

## ఓటు హక్కుతో రాక్షస పాలనకు ముగింపు పలకాలి

రామచంద్రపురం కూటమి అభ్యర్థి సుభాష్


హరీష్‌మాధుర్, సుభాష్‌కు సత్కారం

ద్రాక్షారామ, మే 9: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కుతో రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు దళితులు ముగింపు పలకాలని కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం సాయిమాధవానంద కల్యాణ మండపంలో నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమావేశంలో వాసంశెట్టి సుభాష్ మాట్లాడారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు పెట్టినప్పుడు తాను వ్యతిరేకించినట్లు విషప్రచారం చేస్తున్నారని అంబేడ్కర్ జిల్లాగా పేరు పెట్టడానికి తొలిసారిగా తాను మద్దతు ఇచ్చానని ప్రకటించారు. లాంగ్‌మార్చ్ పెట్టినప్పుడు తన సామాజికవర్గంతో బలప్రదర్శన కూడా చేశానన్నారు. తాను బీసీగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నామంటే అంబేడ్కర్ పెట్టిన భిక్షేనని ఆనాడే ప్రకటించానన్నారు. అమలాపురం అల్లర్లలో ఒక్కశాతం కూడా తన ప్రమేయం ఏమాత్రం లేదని తనపిల్లలు, తాను నమ్మిన ద్రాక్షారామ భీమేశ్వరుని సాక్షిగా చెబుతున్నానన్నారు. మంత్రి విశ్వరూప్ విజయానికి కోట్లు ఖర్చు చేశానని చెప్పారు. కారు కొని ఇచ్చానన్నారు. తన తల్లికి పదవి ఇస్తానని రూ.2 కోట్లు విశ్వరూప్ తీసుకున్నారని ఆరోపించారు. దళితుడ్ని చంపిన ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తిన పెట్టుకున్న పార్టీ 27 దళితుల పథకాలు ఎత్తివేసిన పార్టీ అయిన వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ మాట్లాడుతూ దళిత వ్యతిరేక వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు టీడీపీకి వేసి గెలిపించాలని కోరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థి కాటే సుబ్రహ్మణ్యం టీడీపీ అభ్యర్థి సుభాష్‌కు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ దళిత నాయకులు రవ్వా భూషణం, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జనసేన నాయకుడు బుంగరాజు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజున కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రైవేటు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, అన్ని రకాల సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఎన్నికల పోలింగ్ రోజు ఈ నెల 13న వేతనముతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు జిల్లా సహాయ లేబర్ కమిషనర్ బీఎస్ఎం వలీ పేర్కొన్నారు. అందువల్ల ఆయా సంస్థలు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఎవరైనా ఈ నిబంధనను ఉల్లంఘిస్తే శిక్షార్హులని ఆయన చెప్పారు.

# నేడు పవన్‌కల్యాణ్ రోడ్‌షో

మూడు చోట్ల స్ట్రీట్‌కార్నర్ మీటింగ్స్..ఉప్పాడలో బహిరంగ సభ

పిఠాపురం/పిఠాపురం రూరల్/కొత్తపల్లి, మే 9: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించనున్నారు. మూడు చోట్ల స్ట్రీట్‌కార్నర్ మీటింగ్స్‌లో పవన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పిఠాపురం మండలం కుమారపురంలోని గోకులం గ్రాండ్‌లో గురువారం జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయకుమార్, పిఠాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాసరావులు వెల్లడించారు. 10వ తేదీ ఉదయం 9 గంటలకు పిఠాపురం మండలం చిత్రాడ నుంచి పవన్ రోడ్‌షో ప్రారంభమవుతుంది. అనంతరం 216వ జాతీయ రహదారి మీదుగా పిఠాపురం ఎంపీడీవో కార్యాలయం పక్క నుంచి జగ్గయ్యచెరువు కాలనీలోకి వెళ్లి అక్కడ రాజీవ్‌గృహకల్ప అపార్ట్‌మెంట్లు, సామర్లకోట రోడ్డు, పాదగయ, తహసీల్దారు కార్యాలయం సెంటర్ మీదుగా పాతబస్టాండు, ఉప్పాడ బస్టాండు సెంటర్‌కు చేరుకుని అక్కడ జరిగే స్ట్రీట్‌కార్నర్ సమావేశంలో మాట్లాడతారు. అనంతరం కోటగుమ్మం, మార్కెట్, చర్చిసెంటర్, ఆర్టీసీ బస్‌కాంప్లెక్స్, అగ్రహారం, పశువుల సంత మీదుగా రోడ్‌షో కొనసాగి గొల్లప్రోలు పట్టణంలోకి ప్రవేశిస్తుంది. గొల్లప్రోలులోని మెయిన్‌రోడ్డు, పాతబస్టాండు, రాయవరం సెంటర్, రామాలయం, పల్లపువీధి, ఎంపీడీవో కార్యాలయం, ఈబీసీ కాలనీ మీదుగా రోడ్‌షో ఉంటుంది. అక్కడ జరిగే సమావేశంలో పవన్ ప్రసగించనున్నారు. గొల్లప్రోలు, చేబ్రోలులో రోడ్‌షో అనంతరం మధ్యాహ్నం 3గంటలకు విరామం తీసుకుంటారు. తిరిగి సాయంత్రం 4గంటలకు చేబ్రోలు నివాసం నుంచి పవన్ బయలుదేరి ఏకే, ఏపీ మల్లవరం గ్రామాల మీదుగా రమణక్కపేట, కోనపాపపేట, మూలపేట, అమీనాబాదు గ్రామాల మీదుగా ఉప్పాడ చేరుకుంటారు. అక్కడ రాత్రి 7గంటలకు జరిగే బహిరంగ సభలో ప్రసంగించి కొత్తపల్లి, యండపల్లి, కొండెవరం, నవఖండ్రవాడ గ్రామాల మీదుగా మరలా రాత్రి 10 గంటల సమయానికి పిఠాపురం చేరుకుంటారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పిఠాపురంలో పవన్ విజయం ఇప్పటికే ఖరారయిందని, మెజార్టీపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉందని తెలిపారు. వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా పవన్ గెలుపును ఎవ్వరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. సమావేశంలో జనసేన నాయకులు తోలేటి శిరీష, పిల్లా శివశంకర్, జ్యోతుల సతీష్ పాల్గొన్నారు.

## ట్రైనీ ఐపీఎస్‌లతో కలెక్టర్ భేటీ


ట్రైనీ ఐపీఎస్‌లతో కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమని ట్రైనీ ఐపీఎస్‌లతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత అన్నారు. ఎన్నికల నిమిత్తం జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్‌లు ఎస్పీ జగదీశ్‌తో కలిసి కలెక్టర్ మాధవీలతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల యంత్రాంగం, పోలీసు బందోబస్తు మధ్య సమన్వయం సాధించడం ముఖ్యమన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వ హించడానికి ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గనిర్దేశాలను కచ్చితంగా పాటించాలన్నారు. వివిధ నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు కేటాయిస్తామని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురండి

గోపాలపురం ఎన్నికల ప్రచారంలో గిడుగు రుద్రరాజు


గోపాలపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, మే 9: దేశం, రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్‌పార్టీని ప్రజలందరూ ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని రాజమహేంద్రవరం కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గోపాలపురం అసెంబ్లీ నియోకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 9గ్యారెంటీల కరపత్రాలను ప్రజలకు అందించారు. దేశంలోను, రాష్ట్రంలోను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రమేనని గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. తమను, తమ ఎమ్మెల్యే అభ్యర్థులు మార్టిన్ లూథర్, రాజమహేంద్రవరంసిటీ బోడావెంకట్, రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావు, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, నిడదవోలు అభ్యరి పెద్దిరెడ్డి సుబ్బారావు, అనపర్తి అభ్యర్థి వడియార్ శ్రీనివాస్, రాజానగరం అభ్యర్థి పెద్దబాబులను హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## రాజమహేంద్రవరం పరువును జాతీయ స్థాయిలో తీసేశాడు

● కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే 9 :రాజమహేంద్రవరానికి ఎంతో గొప్ప చరిత్ర, కీర్తి ఉందని అటువంటి నగర పరువును జాతీయస్థాయిలో తీసేసిన ఘనుడు మార్గాని భరత్‌రామ్ అని సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరంలో లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకునే కంబాలచెరువు ట్యాంక్, ఏబీ నాగేశ్వరావు పార్కు(స్టోరేజి ట్యాంక్)ను గతంలో ఏర్పాటు చేశారని చెప్పారు. వర్షం కురిస్తే 20 నిమిషాల్లో ఈ నీరును స్టోరేజీ ట్యాంక్‌లోకి పంపి వాటిని లిఫ్ట్ చేయడం, నల్లచానల్ గుండా గోదావరిలోకి వదలడం చేస్తారని చెప్పారు. కానీ నగరంలో భరత్ రామ్ కార్పొరేషన్ నిధులతో చేసిన కొన్ని అనాలోచింతంగా ఏకపక్ష పనులతో నగమంతా ముంపు బారిన పడిందని ఈనెల 7న మధ్యాహ్నం కురిసిన వర్షంతో ప్రజలందరికీ అర్థమైందన్నారు. అతను పనులు చేస్తున్నప్పటి నుంచి తాము పదేపదే చెబుతూనే ఉన్నామన్నారు. ప్రజలెవ్వరికి అర్థం కాలేదని వర్షం కురిసి నగరంలో కార్లు కొట్టుకుపోయి, బైక్‌లు మునిగిపోయి, ఇళ్లలోకి నడుములోతునీరు చేరితేగాని పరిస్థితి అర్థంకాలేదన్నారు. అబ్రాడ్ నుంచి ఇతర ప్రాంతాలలో వుంటున్న మనవాళ్ళు రాజమహేంద్రవరం జలదిగ్బంధంలో చూసి ముక్కున వేలువేసుకున్నారని చెప్పారు. ఏమిటి ఇది మన రాజమండ్రా? ఎందీబై మన నగరాన్ని ఇలా చేశారని అడుగుతున్నారన్నారు. జబ్బర్‌దస్త్ కామెడియన్లు అయితే భరత్‌రామ్‌ను పడవలు కొని ఇవ్వమనండి అని కామెడీచేశారని అన్నారు. అవగాహనలేనివాడికి, ఇగోతో అంతా నాఇష్టం అనేవాడికి అధికారం ఇస్తే ఇలానే ఉంటుందన్నారు. ఫుట్ పాత్‌లు హైట్ పెంచి డివైడర్లు పెంచి డ్రైనేజీలకు అవులెట్ కనెక్ట్ చేయ్యలేదన్నారు. ఇటువంటి అనాలోచి పనులు చేసిన వాడికి ఓట్లుకాదు పోట్లు పడతాయన్నారు ముంపుప్రాంతాల్లో పర్యటించినప్పుడు బాధిత ప్రజలు కష్టాలు స్వయంగా చూసానని చెప్పారు. 70 ఏళ్ల సీనియర్ సిటీజన్ భరత్ రామ్ చేస్తున్న పనులను ప్రశ్నిస్తే నీకు ఏమి తెలియదు అన్నాడట ఇప్పుడు ఈ వర్షం కురిసాక అతను తనకు ఏమితెలుసో చెప్పడానికి ఫోను చేస్తుంటే భరత్ లిఫ్ట్ చెయ్యడంలేదని ఆ పెద్దాయనే చెప్పారు. మరొక వృద్ధురాలు అయితే అయ్యా భరత్‌రామ్ తమకు 24గంటలు నీరు సరపరా చేస్తానంటే ఎంతో అనుకున్నామ్ బాబు వర్షం నీరు మా ఇళ్ళలోకి వచ్చి చేరాక అర్థమైందని అంటుందని అన్నారు. ఉమామార్కండేయ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ యిన్నమూరి దీపు, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, చాపల చిన్నరాజు, కనకాల రాజా తదితరులు పాల్గొన్నారు.

## 54 బీసీ కార్పొరేషన్లకు బెంచీలు, కుర్చీలు తప్ప నిధులు లేవు

● రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల


సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, మే 9 : ఐదేళ్ల జగన్ పాలనలో బీసీలకు 54 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బెంచీలు, కుర్చీలు ఇచ్చి నిధులు లేకుండా దగా చేశాడని రూరల్ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం గాంధీపురంలోని ప్రియాంక గార్డెన్స్‌లో గురువారం జరిగిన రూరల్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చా క బీసీలను తొక్కివేసారని, అడ్డువచ్చిన వారిని హత్యలు చేశారని గోరంట్ల మండిపడ్డారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కూటమి విజయానికి కృషిచేయాలన్నారు. ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన, రూరల్ ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సింహా ద్రి కనకాచార్యులు, టీఎన్‌టీయూసీ మాజీ జిల్లా అధ్యక్షుడు నక్క చిట్టిబాబు, మీడియా కోఆర్డినేటర్ వేణు, పార్లమెంట్ విశ్వబ్రాహ్మణసాధికార సమితి కన్వీనర్ వీరమల్ల సత్తిబాబు పాల్గొన్నారు.

## అవినీతికి అలవాటుపడిన భరత్ రామ్ భారీస్కామ్‌కు స్కెచ్ వేశాడు

● జనసేన సీటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ





రాజమహేంద్రవరం సిటీ, మే 9: గత ఐదేళ్ళుగా రాజమహేంద్రవరంలో వివిధ పనుల పేరుతో అవినీతికి పాల్పడ్డ ఎంపీ భరత్ రామ్ రాబోయే రోజుల్లో భారీ స్కామ్‌కు స్కెచ్ వేశాడని జనసేన రాజమహేంద్రవరంసిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఆరోపించారు. రాజమహేంద్రవరం అనుశ్రీ థియేటర్ ప్రాంగణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక భరత్ రామ్ టాప్ 10 పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలెవ్వరూ నమ్మేపరిస్థితి లేదన్నారు. గోదావరి నదీ ఘాట్ అనుసంధానం పేరుతో భారీ స్కామ్‌కు స్కెచ్ వేశాడని చెప్పారు. తమ కాళ్ళపై తాము నిలబడేందుకు కావలసిన వనరులను సమకూర్చడం మానేసి కొబ్బరి చెట్లు, ఆలోవీరాలతో అద్భుతాలు చేయిస్తానంటూ మహిళలను మాయచేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నగరంలో సుందరీకరణ పేరుతో స్ట్రీట్ లైట్ పోల్స్ వేసి రూ.40లక్షల 62వేలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఈ మొత్తాన్ని అధికారులు భరత్ రామ్ నుంచి రికవరీ చేయాలనికోరారు. కూటమి అధికారంలోకి రాగానే భరత్‌రామ్ అవినీతి లెక్కలు అన్నీ తేలుస్తామన్నారు. కేవలం తన పబ్లిసిటీ కోసం ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండా భరత్ రామ్ అనాలోచితంగా చేసిన పనుల వల్ల నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొద్దిపాటి వర్షానికే నగరం మొత్తం జలమయం అయ్యిందని ధ్వజమెత్తారు.

# కమలానికి ఓటేసి ఆశీర్వదించండి

● ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


బిక్కవోలులో రోడ్‌షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


కొమరిపాలెంలో మాజీ జెడ్పీటీసీ పడాల రాముతో కలిసి ప్రచారం చేస్తున్న నల్లమిల్లి


అనపర్తి మండలం రామవరం ప్రచారంలో మనోజ్‌రెడ్డికి హారతి పడుతున్న మహిళ

అనపర్తి, మే 9 : వైసీపీకి ఒక్క చాన్స్ ఇచ్చిన నాటి నుంచి అనపర్తి నియోజకవర్గ ప్రజలు స్వేచ్ఛాయువులతో జీవించడం మరచిపోయారని ఇప్పటికైనా భయాన్ని వీడి కమలాన్ని ఆదరించి స్వేచ్ఛగా జీవనం సాగించాలని ఎవరికీ భయ పడాల్సిన పనిలేదని ప్రజలను రక్షించుకునేందుకు తాను ప్రజల వెంటే నడుస్తానని ఎన్డీయే కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిక్కవోలు, పెదపూడి మండలాల్లో ఆయన పర్యటి ంచా రు. కొమరిపాలెం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ పడాల రాముతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిక్కవోలులో కార్యకర్తల బైక్ ర్యాలీతో రోడ్‌షో నిర్వహించారు. పెదపూడి మండలం కరకుదురులో రోడ్‌షో నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. కమలం గుర్తుపై ఓట్లువేసి అసెంబ్లీకి తనను పార్లమెంట్‌కు దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయి జీవిస్తున్నారని ముఖ్యంగా కొమరిపాలెం వంటి గ్రామంలో పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. వైసీపీ పాలకులకు రోజులు దగ్గర పడ్డాయని ఎవరినీ వదలి పెట్టేదిలేదని ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. బిక్కవోలులో నిర్వహించిన రోడ్‌షోలో నల్లమిల్లికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎక్కడకు వెళ్లిన హారతులతో మహిళలు స్వాగతం పలికారు. 83 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో ఇంతటి ఆదరణ తాను చూడలేదని వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారని అన్నారు.

### రామవరంలో నల్లమిల్లి తనయుడు ప్రచారం

అనపర్తి, రంగంపేట మండలాలలో నల్లమిల్లి కుటుంబ సభ్యులు పర్యటించి నల్లమిల్లి విజయం కోరుతూ ప్రచారం నిర్వహించారు. రామవరంలో నల్లమిల్లి తనయుడు మనోజ్‌రెడ్డి ప్రచారం చేశారు. పెడపర్తిలో నల్లమిల్లి కుమార్తె డాక్టర్ సనాతని ఇంటింట ప్రచారం నిర్వహించి కమలం గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు.

### జి.దొంతమూరులో మహాలక్ష్మి, సనాతనిల ప్రచారం

**రంగంపేట:** మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని అనపర్తి నియోజక వర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి అన్నారు. మండలంలోని జి.దొంతమూరులో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను కమలం గుర్తుపై వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రంగంపేట మండలం దొంతమూరు ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి కుమార్తె డాక్టర్ సనాతనిని ముద్దాడుతున్న వృద్ధురాలు, ప్రచారంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి భార్య మహాలక్ష్మి

## ఏజెన్సీ సమాచారం

### హోంగార్డుపై తేనెటీగల దాడి



చికిత్స పొందుతున్న హోంగార్డు

మోతుగూడెం, మే 9: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న పొల్లూరు ప్లాంట్ మెయిన్ గేటు వద్ద ఏపీ జెన్కో చెక్‌పోస్టు వద్ద గురువారం ఎక్స్ సర్వీస్ మెన్ కరీముల్లా, హోంగార్డు రామానాయుడుపై తేనెటీగలు దాడి చేశాయి. హోంగార్డు రామానాయుడు ఎటు వెళ్లాలో తెలియక ప్రాణాలు కాపాడు కోవడం కోసం అటు ప్రక్కగా ఉన్న సీలేరునదిలో దూకి ప్రాణాలను కాపాడుకున్నాడు. దీంతో ఎక్స్ సర్వీస్‌మెన్ తోటి ఉద్యోగులకు, పై అధికారులకు ఫోన్‌చేసి సమాచారం అందించాడు. హుటాహుటిన సెక్యూరిటీ ఆఫీసర్ సూర్యమోహన్, తోటి ఉద్యోగులు వారికి ఏపీ జెన్కో భవ్య హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లి ప్రథమ శిక్ష చేయించారు. ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.బాలకృష్ణ, హోంగార్డు రామానాయుడిని పరామర్శించి అతని ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకు న్నారు. మెరుగైన చికిత్స కోసం చింతూరు గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించారు. చింతూరు వైద్యులు రామానాయుడుకు ప్రమాదం తప్పిందని ఆరోగ్యం నిలకడగా ఉందని అబ్జర్వేషన్లో ఉండాలన్నారు.

### ఎన్డీయే కూటమి విస్తృతప్రచారం



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

మోతుగూడెం, మే 9: చింతూరు మండలం తూలుగొండ, దబ్బగూడెం, తులసిపాకాల గ్రామాల్లో ఎన్డీయే కూటమి పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతకి కమలం గుర్తుపై, రంపచోడవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషదేవికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటిప్రచారం నిర్వహించారు.ప్రచారంలోమేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ టీడీపీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యూనిట్ ఇన్‌చార్జ్ మల్లెల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు, యూనిట్ ఇన్‌చార్జ్ శీలం తమ్మయ్య, శ్యామల, వినోద్, రవి,బీజేపీ అబ్జర్వర్ నీలకంఠం దాసరి రమణారెడ్డి, నోముల రామారావు, కట్టం ముత్తయ్య, , కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలింగ్ అధికారుల విధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ మౌలానా ఫాజిల్

వరరామచంద్రాపురం, మే 8: పోలింగ్ బూత్‌లలో అధికారుల విధులపై పోలింగ్ అధికారులకు గురువారం రేఖపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో తహశీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో బూత్‌లెవెల్ అధికారులు నిర్వహించే విధులపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్ జె.బాబురావు, ఆర్.ఐ.రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### 'కూటమిని గెలిపించండి'



ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

వై.రామవరం, మే 9: రంపచోడవరం నియోజకవర్గంలో కూటమిని గెలిపించాలంటూ ఆపార్టీ శ్రేణులు గురువారం పలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషదేవిని సైకిల్‌గుర్తుకు, అరకు పార్లమెంటు అభ్యర్థి కొత్తపల్లి గీతను కమలం గుర్తుపైన ఓట్లువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నరేంద్రమోడీ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని వారు తెలిపారు.

### ఆంధ్రాలో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ ఎమ్మెల్యేల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఎమ్మెల్యే లక్మ

కూనవరం, మే9: ప్రస్తుతం ఆంధ్రాలో జరుగుతున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అరకు పార్లమెంటు సీపీఎం అభ్యర్థి అప్పలనర్స, అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావును గెలిపించాలని కోరుతూ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కుంట అసెంబ్లీ ఎమ్మెల్యే లక్మ, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే కె.సాంబశివరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండలానికి సరిహద్దు రాష్ట్రాలు కావడంతో ఇక్కడికి వచ్చి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రాలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయన్నారు. పోలవరం నిర్వాసితులకు జగన్ ఇప్పటికీ ఎటువంటి సహాయం అందించకపోవడం విచారకరమన్నారు. వరదలు వస్తే కేవలం రూ.2వేలతో చేతులు దులుపుకున్నారని పక్క రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్‌లో వరదలు వస్తే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. రాబోయే రోజుల్లో ముంపు మండలాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

### చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో
## పీడీజే గంధం సునీత సమావేశం

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత సమావేశమయ్యారు. జూన్ 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలోని బాధితులకు తగు పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవడంపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి ఆ జాబితాను డీఎల్‌ఎస్‌ఏకి అందజేయాలని ఆమె ఆదేశించారు. అలాగే రాజీపడదగిన ఇతర కేసులను కూడా గుర్తించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్ బాబు, జిల్లా అదనపు న్యాయమూర్తులు ఆర్.శివకుమార్, వైబీ నాయుడు, ఎం.మాధురి, ఆర్.శ్రీలత, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎ.కృష్ణ, జి.శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత

### ఓటర్లు ప్రలోభాలకు లోనుకావద్దు

రాజానగరం(కోరుకొండ), మే 9 : ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుకొండ సీఐ నాగమురళి కోరారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో గురువారం ఆయన ఓటు హక్కు వినియోగం, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన వారంతా విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామపెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ప్రజాసంక్షేమ పాలనందిస్తాం

- అన్నా క్యాంటీన్లు మళ్లీ తెరుచుకుంటాయి
- గోదావరి ప్రక్షాళనను నిర్లక్ష్యం చేశాడు
- కూల్చివేతలు దోపిడీలు తప్ప వైసీపీ చేసిందేమీ లేదు
- రోడ్ షోలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



ప్రజలకు అభివాదం తెలుపుతున్న ఆదిరెడ్డి





రోడ్ షోలో ఆదిరెడ్డి శ్రీనివాస్, వెంట వెళ్తున్న కార్యకర్తలు నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, మే 9 : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించండి తాము అధికారంలోకి రాగానే ప్రజాసంక్షేమ పాలన ఆరంభిస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం నగరంలో 3,4,5,9, 10,11డివిజన్లలో మాజీ కార్పొరేటర్లు, పార్టీ ఇన్‌చార్జిలతో కలిసి ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో ఆయా డివిజన్లలో ప్రధాన విధులు, మెయిన్ రోడ్డులు గుండా సాగింది. ఈసందర్భంగా ఆయా డివిజన్లలో మహిళలు ఆయనకు పూలదండలువేసి, హారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టి తీసీ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని కూల్చివేయడం, అన్నింటినీ దోచుకోవడం, దాచుకోవడమే చేశాడన్నారు. రాజమహేంద్రవరంలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని భరతరామ్ దుర్వినియోగం చేశాడన్నారు. గోదావరి ప్రక్షాళణకు కేంద్రం నిధులు కేటాయిస్తే ఏంచేసాడో చెప్పాలన్నారు. ప్రజలపై భారాలు మోపారని చెప్పారు. వైసీపీ పాలనలో గంజాయి బ్యాచ్‌లు, బ్లేడ్ బ్యాచ్‌లు పెరిగిపోయాయని చెప్పారు. ప్రజలకు మేలు జరిగిందటే అది చంద్రబాబు పాలనలోనేనని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు తెరిపించి పేదలకు అంకితం చేస్తామని చెప్పారు. అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. నగరంపై పూర్తి అవగాహన ఉన్న తనను గెలిపిస్తే నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. హెల్త్ సిటీగా మార్చడం, మెరుగైన పారిశుద్యం అందించడం, టూరిజం హబ్‌గా అభివృద్ధి, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, మహిళ రక్షణదళం ఏర్పాటు, నగరంలో గతంలో తాము నిధులు తెస్తే వాటిని బాగుచెయ్యకుండా వైసీపీ వదిలేసిన బీసీ, ఎస్సీ వసతిగృహాలు అభివృద్ధి చేస్తామని, ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని రాజమహేంద్రవరం సిటీ కూటమి అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపైన, కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నగర ఇన్‌చార్జి యెనుముల రంగబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, టీడీపీ నాయకులు ఉమామార్కండేయస్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, ఎం.బాబురావు, తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు, 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, కందికొండ అనంత్, టీడీపీ నాయకులు మస్తాన్ చౌదరి పాల్గొన్నారు.



రోడ్ షోలో ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు పూలమాలలో స్వాగతం పలుకుతున్న ప్రజలు





రోడ్ షోలో కార్యకర్తలు, నాయకుల ర్యాలీ దృశ్యం

### క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- రాజమహేంద్రి స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ టీకే

రాజమహేంద్రవరం సిటీ, మే9: ఇంటర్నేషన్ యోగా జడ్జిగా రాజమహేంద్రవరానికి చెందిన కర్రి నాగవెంకట శ్రీధర్ రెడ్డి, స్టేట్‌జడ్జిగా హేమనిర్మలారెడ్డిలు ఎంపిక కావడంపట్ల రాజమహేంద్రి స్పోర్ట్స్ అకాడమీ ఛైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఇద్దరు యోగా జడ్జిలను పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా టీకే మాట్లాడుతూ ఇంటర్నేషన్ యోగా జడ్జిగా కర్రి నాగవెంకట శ్రీధర్‌రెడ్డి, స్టేట్ జడ్జిగా హేమనిర్మలారెడ్డిలు నియమితులుకావడం రాజమహేంద్రవరానికే గర్వకారణమన్నారు. ఇప్పటికే శ్రీధర్‌రెడ్డి గిన్నీస్ బుక్ రికార్డు సాధించారన్నారు. నగరంలో క్రీడాకారులను అన్నివిధాలా ప్రోత్సహించడంలో అకాడమి ముందంజలో వుంటుందన్నారు. సరైన ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం లేకపోవడం చాలా లోటని అన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గతనెల 29న నుంచి ఈనెల 3వతేదీ వరకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యోగా అకాడమీలో తాను శిక్షణపొందానని చెప్పారు. ప్రధాని మోదీ యోగాను కూడా ఒలింపిక్స్‌లో ఒక క్రీడగా ప్రవేశపెట్టేందుకు అసరమైన చొరవ తీసుకుంటున్నారన్నారు. ఏషియన్స్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌లో యోగా క్రీడగా ప్రవేశపెడితే తనకు అక్కడ జడ్జిగా వ్యవహరించేందుకు అవకాశం వస్తుందన్నారు. యువతకు యోగా శిక్షణ ఇచ్చి అంతర్జాతీయస్థాయికి వెళ్లేందుకు కృషిచేస్తామన్నారు. తమకు సహాయసహకారాలు అందిస్తున్న టీకే విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసిన ఉద్యోగులు

- రిటర్నింగ్ అధికారి ప్రశాంత్‌కుమార్

రంపచోడవరం, మే 9: సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఈనెల 4వ తేదీ నుంచి 9వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును 3,742 మంది ఉద్యోగులు వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. మొత్తం 4,408 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా రంపచోడవరం నియోజకవర్గం నుంచి 3274 మంది, పాడేరు నియోజకవర్గం నుంచి 13 మంది, అరకు నియోజకవర్గం నుంచి ఒకరు, ఇతర జిల్లాల నుంచి 454 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలీసు భద్రతతో వాహనంలో పోస్టల్ బ్యాలెట్ బాక్సులను సబ్ కలెక్టరు కార్యాలయానికి తరలించారు. పోలింగ్ కేంద్రాల ఇన్‌చార్జి ఏపీ రమణ, డీటీలు బి.రాజు, స్వామి, బాలాజీ, రవీంద్రబాబు, సుధాకర్‌బాబు, సరిత, శ్రీధర్, విశ్వనాథ్, శివ, వీరభద్రరావు పాల్గొన్నారు.

### ఎన్డీఏ కూటమిని గెలిపించండి

దేవీపట్నం, మే9: ఎన్డీఏ కూటమిని గెలిపించాలని దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి అన్నారు. మండలంలో ఇందుకూరు 1 ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఏనుగులగూడెం, అగ్రహారం తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేపట్టారు.

# కూటమికి అభ్యర్థులను గెలిపించండి

- ఆడపడుచుగా అడుగుతున్నా..ఆశీర్వదించండి
- జోరుగా సాగిన పురందేశ్వరి, బత్తుల రోడ్ షో

రాజానగరం/దివాన్‌చెరువు/కోరుకొండ, మే 9: సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ,టీడీపీ, జనసేన బలపర్చిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీ, దివాన్‌చెరువు, రాజానగరం, పల్లకడియం, కానవరం, కొత్తతుంగపాడు, పుణ్యక్షేత్రం, కొండగుంటూరు గ్రామాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణలతో కలిసి గురువారం రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజల్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడటమే కాకుండా రాజధాని నిర్మాణం చేసుకోలేక తలలేని మొండెంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయిందన్నారు. రాజధాని నిర్మాణానికి అమరావతిలో రైతులు ఇచ్చిన 35వేల ఎకరాల భూమి ప్రస్తుతం ఎడారిగా దర్శనమిస్తోందన్నారు. ప్రస్తుత పాలకులు చేసిన రూ.14 లక్షల కోట్ల అప్పులతో మన రాష్ట్ర అప్పుల ఆంధ్రగా మారిందన్నారు. రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యం అయ్యా రని, రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ నిర్వహించలేదని, ఒక్క పరిశ్రమ తీసుకురాలేకపోయారని తీవ్రంగా దుయ్యబట్టారు. దీంతో యువత పొట్ట చేతపట్టుకుని వలసపోయే పరిస్థితులు దాపురించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు 22 లక్షల పక్కా గృహాలను మంజూరు చేస్తే, వాటిని పూర్తిస్థాయిలో నిర్మించి పేదలకు గూడును కల్పించలేని అసమర్ధ ప్రభుత్వమని విమర్శించారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకిరావడం, మోదీ ప్రధాని కావడం ఖాయమని, రాష్ట్రంలో కూడా ఎన్డీయే కూటమి తరపున పోటీచేసిన అభ్యర్థులను గెలిపించాలని పురందేశ్వరి కోరారు. ప్రతి ఓటరుకు రెండు ఓట్లు ఇస్తారని మొదటి ఓటు ఈవీఎంలోని 4నెంబరులో కమలం గుర్తుపై తనకు ఓటు వేయాలన్నారు. రెండో ఓటును ఈవీఎంలోని 5వ నెంబరుపై గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కోరారు.కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పోలింగ్‌కు ఇక మూడు రోజులే గడువు ఉందని, రాష్ట్ర భవిష్యత్తు, నియోజకవర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తననూ, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరిని గెలిపించాలని కోరారు. ఈవీఎంలో తన గుర్తు 5వ నెంబరుపై ఉంటుందని, ఓటర్లు దీనిని గమనించి ఓటు వేయడం ద్వారా ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గంగిశెట్టి చంటిబాబు, కంటే కేశవరావు, నాయకులు వంక మల్లిబాబు, కందుల బాబూరాయుడు, తనకాల నాగేశ్వరరావు, ఏపీఆర్ చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి, పేపకాయల విష్ణుమూర్తి, పల్లకడియం కృష్ణ, ద్వారంపూడి నాగమునేశ్వరరావు, దేశాల శ్రీను, చావా రమ్య, ప్రసాద్, అట్రు బ్రహ్మాజీరావు, కమిడి శ్రీరాం జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



ప్రచార రథంపై అభివాదం చేస్తున్న పురందేశ్వరి, బత్తుల బలరామకృష్ణ

#### పురందేశ్వరిని కలిసిన వడ్డి కుమార్తె...

కడియం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివంగత వడ్డి వీరభద్రరావు కుమార్తె దేవు పద్మజ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని గురువారం పల్లకడియంలో కలిశారు. ఆమెతోపాటు భర్త కొండలరాయుడు, కుమారుడు రాంచరణ్ పురందరేశ్వరిని కలిశారు.

- రానున్న ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి తన తండ్రి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కోరుతూ కూటమి అభ్యర్థి బలరామకృష్ణ కుమార్తె వందనాంబిక ఓటర్లను అభ్యర్థించారు. మండలంలో గాదరాడలో గురువారం తండ్రి తరపున ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



పల్లకడియంలో నాయకులతో పురందేశ్వరి, బత్తుల



ప్రచార రథంపై పురందేశ్వరి, బత్తుల, బీవీఆర్ చౌదరి



గాదరాడలో ఎన్నికల ప్రచారంలో బత్తుల కుమార్తె వందనాంబిక

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- ఓటింగ్ శాతం పెరగాలి
- జిల్లా ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ బలరామ్ మీనా

కడియం, మే 9: ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి, ఓటింగ్ శాతం పెరగాలి అని తూర్పుగోదావరి జిల్లా ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ బలరామ్ మీనా తెలిపారు. ఆయన గురువారం కడియం మండలంలో కడియం, బుర్రిలంక, మాధవరాయుడుపాలెం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా జరగాలని, ఓటింగ్ శాతం పెరగాలని, మండలంలో ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అందుకోసం పోలీస్‌శాఖ అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలతో మాట్లాడారు. పోలింగ్ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్, కడియం సీఐ బి.తులసీధర్, ఎస్ఐ కృష్ణసాయి, సెక్టార్ అధికారి సుదీర్‌కుమార్, బూత్ లెవెల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ బలరామ్ మీనా

### బీసీలను మోసం చేస్తున్న వైసీపీ

- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, మే 9 : వైసీపీ పార్టీ బీసీలను మోసం చేస్తున్నదని తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ కూటమి నాయకులు విమర్శించారు. గురువారం రాజమహేంద్రవరంలోని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా నాయకులు దాసరి గురునాధం, ఎస్కే భాషా, లిమ్రా, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్, రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడారు. బీసీలను వంచన చేసే ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని, ఈ విషయం బీసీ సమాజం గ్రహించాలని వారు కోరారు. అన్నదమ్ముల్లా ఉన్న గీత కులాల మధ్య చిచ్చుపెట్టిన వైసీపీ నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. మోదీ ప్రభుత్వం బీసీ సాధికారిత దిశగా అడుగులు వేస్తుంటే రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి పాలనలో బీసీలు వంచనకు గురయ్యారని ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యసాయిరాం, చిన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి రానుంది..

- వీరవరం, వేమగిరిల్లో గోరంట్ల ప్రచారం



కడియం మండలం వీరవరంలో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల



ఓటర్లకు అభివాదం చేస్తున్న గోరంట్ల



వేమగిరిగట్టు వద్ద గోరంట్లకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 9: చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవు. రాష్ట్రానికి పరిశ్రమలు లేవు. అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం కడియం మండలం వీరవరం, వేమగిరి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వీరవరంలో ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో వినాయక, ఆంజనేయస్వామి ఆల యాల్లో పూజలు చేశారు. వేమగిరి గ్రామంలో వేమగిరిగట్టు ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్నివ ర్గాల ప్రజలు అవస్థలు పడ్డారన్నారు. పన్నుల భారం, విద్యుత్, ఆటో చార్జీలు, నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడి జీవనం భారంగా మారిందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసుగు చెందారని మార్పు కోరుకుంటున్నారన్నారు. రానున్నది కూటమి అని, కూటమి అధికారం లోకి రాగానే యువతకు ఉపాధి, 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి వంటి పథకాలు అమలు చేస్తామన్నారు.ఉమ్మడి మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు టీడీపీ సైకిల్ గుర్తుపైనా, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ-కమలం గుర్తుపైనా ఓటేసి విజయం చేకూర్చాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు.

- వీరవరంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ, జనసేననాయకులు ఆదిమూలం సాయిబాబా, రేమెళ్ల సూరన్న, ఇనుమర్తి ప్రభాత్, అన్నందేవుల కోదండరాముడు, నేతల పాపారావు, దొంతంశెట్టి శ్రీను, బత్తుల వాసు, గేరు నాగేశ్వరరావు, గంధం వీరబాబు, లంక చిన్నా, ఆకుల శివరామ్, కొత్తపల్లి దుర్గయ్య, కర్రా చిన్నా పాల్గొన్నారు.



ధవళేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- వేమగిరిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వెలుగుబంటి నాని, గుత్తుల కృష్ణ, వాసంశెట్టి నాగబాబు, యనమదల రాజు, కాండ్రేగుల సత్తిబాబు, పితాని శివరామకృష్ణ, జంగా వినోద్, కొప్పిశెట్టి రాజేష్, చిల్లి దాసు, కోలా శ్రీను, పీతల ముత్యాలరావు, వాసంశెట్టి బాలాజీ, సుంకర గోపాలకృష్ణ, దంగేటి శ్రావణ్, బొల్లాడి జాన్‌బాబు, పుణుకు రవి, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, టి.వేణు పాల్గొన్నారు.

**ధవళేశ్వరం:** ఎన్నికల ప్రచారంలో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి స్థానికులు ప్రచారం చేశారు.గురువారంరాత్రి స్థానిక కొత్తపేటనందుల వీధి, వాడపేట, తదితర ప్రాంతాల్లో గోరంట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు చోట్ల ప్రజలు పూలతో స్వాగతం పలికి హారతులు పట్టి దీవించారు. గో రంట్ల మాట్లాడుతూ పేదలకు సంక్షేమం అందాలంటే అసెంబ్లీ అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థిగా పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు పండూరి అప్పారావు, పుకెళ్ళ రాజు, ఆళ్ళ ఆనందరావు, కె.సత్తిబాబు, పౌరోజు మాణిక్యాలరావు, దాసరి చిన రమణ, టి. రామసుబ్బారావు, దాసరి సాగర్, జ్యోతుల సత్యనారాయణ, షేక్ అమీనా తదితరులుపాల్గొన్నారు.

### పాలిసెట్‌లో శ్రీగౌతమి విద్యార్థికి 50వ ర్యాంకు

రాజమహేంద్రవరం కల్చరల్ మే 9: రాజమహేంద్రానికి చెందిన శ్రీ గౌతమి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 50వ ర్యాంకు, 500లోపు 6 ర్యాంకులు, 1000 లోపు 9 ర్యాంకులు, 2000లోపు 13 ర్యాంకులు, 5000 లోపు 20 ర్యాంకులు సాధించినట్లు శ్రీ గౌతమీ కరస్పాండెంట్ సుంకర రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని కె.శ్రీలక్ష్మీప్రణతి 50వ ర్యాంకు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. శ్రీ గౌతమీ స్కూల్ కరస్పాండెంట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.






# చరితను.. మార్చేది వీళ్లు!



కుర్రాళ్లోయ్.. కుర్రాళ్లు.. వెర్రెక్కి ఉన్నోళ్లు.. కళ్లాలే లేనోళ్లు.. హద్దులేవి లేనివాళ్లు.. ఆవేశం ఉన్నవాళ్లు.. గతమును పూడ్చేది వీళ్లు.. చరితను మార్చేది వీళ్లు.. కథలై నిలిచేది వీళ్లు.. కలలకు పందిళ్లు వీళ్లు.. వీళ్లేనోయ్ నేటి మొనగాళ్లు.. ప్రస్తుత ఎన్నికలకు ఈ పాట అతికినట్టు సరిపోతోంది. ఎందుకంటే ఈ రాష్ట్ర భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంది.. ఈ ఎన్నికల మలుపు తిప్పేది.. గెలుపు వాకిట నిలిపేది యువతే.. ప్రస్తుతం వారి ఓటు కీలకం కానుంది.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లెక్కలు తీస్తే ఎంత కీలకమో అర్థమైంది.. ప్రస్తుతం మూడో వంతు ఓటర్లు వారే ఉన్నారు. కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంటుల పరిధిలో మొత్తం 47.81 లక్షల మంది ఉన్నారు.. ఈ సంఖ్యలో 9.31 లక్షలు యువ ఓటర్లే.. వీరిలో తొలి ఓటు వేసేవారు అధికంగానే ఉన్నారు.. ఈ సమయంలో ఎవరు ఎటు వైపు ఉన్నారనేది అభ్యర్థులకు అంతుచిక్కని ప్రశ్న.. ముఖ్యంగా యువత మనసులో ఏముందో తెలుసుకునేందుకు 18 నుంచి 29 ఏళ్ల మధ్య ఉన్న యువతను ప్రశ్నిస్తే.. మార్పు రావాలి.. కావాలి అంటున్నారు..

## యువతరం ఓటెటో.. 2024 తీర్పటు!

- మరో మూడు రోజులు..72 గంటల్లో ఓటరు తీర్పు
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యువతరం ఓట్లే కీలకం
- ఈ దఫా తొలిసారి ఓటుహక్కు కలిగినది లక్ష మందిపైనే
- కాకినాడ జిల్లాలో 52 వేలు, తూ.గో.జి 40 వేలు, కోనసీమ 36 వేలు
- మొత్తం ఓటర్లు 47.81 లక్షలు... యువత 9.31 లక్షలకుపైగా
- ఈసారి నిర్ణయాత్మక శక్తి యువతరమే
- జగన్ సర్కారులో నిలువునా దగాపడ్డ యువత
- యువతకు కూటమి మేనిఫెస్టోలో పట్టం




(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఓటంటే వజ్రాయుధం.. ప్రజల తలరాతలు మార్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి లభించే ఒకే ఒక్క అవకాశం.. అధికారం అండతో చెలరేగే నేతల ఆటకట్టించే పాశుపతాస్త్రం.. ధర్మాన్ని కాపాడే ఏ ఒక్క అవకాశాన్ని ఎవరూ వదులుకోకూడదు. ఓటు కూడా అలాంటి ఒక్క అవకాశమే. అలాంటి అవకాశం ఐదేళ్ల తర్వాత మళ్లీ వస్తోంది. మరో మూడు రోజులు.. 72 గంటల్లో అసెంబ్లీ ఎన్నికల ఓటు వేసే సువర్ణావకాశం లభిస్తోంది. ఈనేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ దఫా ఎన్నికల్లో యువతరం ఓటు అత్యంత కీలకం కాబోతోంది. జిల్లాలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా అత్యధికంగా ఉన్న మహిళా ఓటర్లే కీలక నిర్ణేతలుగా మారుతున్నారు. కానీ ఈసారి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్న యువత సైతం అత్యంత కీలకంగా మారనున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లోని (నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం సహా) 22 నియోజకవర్గాల్లో 47.81, లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అంటే కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంటు పరిధిలోని ఓటర్లు వీరు. వీరిలో 1,29,920 మంది వరకు తొలిసారి ఓటు అవకాశం దక్కించుకున్నారు. వీరిలో కాకినాడ జిల్లాలో 52 వేలు, తూర్పుగోదావరి జిల్లాలో 40,509, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 37,411 మంది యువ ఓటర్లు ఉన్నారు. వీరంతా తొలిసారి తమ ఓటు హక్కుతో తీర్పు నివ్వనున్నారు. వీరంతా ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తిగా మారింది. అటు ఉమ్మడి జిల్లాలో మొత్తం ఓటర్లలో 18 నుంచి 29 యువ ఓటర్లు 9.31 లక్షల మంది వరకు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సరైన ప్రభుత్వాన్ని ఎంచుకునే అంశంలో వీరి పాత్ర అత్యంత కీలకంగా మారనుంది.



అయితే ఈ దఫా యువతరం ఓటు ఎవరికి అనేది అనేక ఆకాంక్షలతో ముడిపడి ఉంది. గత ఎన్నికల సమ యంలో ఏటా జాబ్ క్యాలెండర్, డీఎస్సీ, పారిశ్రామిక రంగంలో అద్భుత ఉపాధి అవకాశాలు అంటూ జగన్ సర్కారు నమ్మించి ఆనక అధికారంలోకి వచ్చాక యువతను నిలువునా వంచించింది. దీంతో వారంతా వైసీపీ సర్కారుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహంగా ఉన్నారు. ఐదేళ్లుగా జాబ్ నోటిఫికేషన్ల నుంచి డీఎస్సీ, ఇతర పోస్టుల వరకు ఏవీ భర్తీ చేయకుండా యువతరాన్ని నట్టేట ముంచారనే అభిప్రాయం వీరిలో వ్యక్తమ వుతోంది. కొత్త పరిశ్రమలు రాక, ఉన్నవాటిని బెదిరించి తరిమేశారన్న ఆగ్రహావేశాలు ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా యువతరాన్ని కుదిపేస్తున్నాయి. ఇదే సరైన ప్రభుత్వాన్ని ఎంచుకోవాలన్న ఆకాంక్ష వైపు నడిపిస్తోంది. జిల్లాలో గడచిన కొన్ని వారాలుగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ల పర్యటనలో యువత ఎక్కడికక్కడ ప్లకార్డులు పట్టుకుని జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాలు కావాలంటూ తమ ఆవేదన వ్యక్తం చేసిన తీరు త్వరలో జరగనున్న యువతరం ఓట్ల గమ్యమేటో చాటినట్టయింది. వీరి ఆకాంక్షలకు తగ్గట్టుగానే టీడీపీ కూటమి మేనిఫెస్టోలో ఏటా నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీ.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పన, డీఎస్సీ నోటిఫికేషన్ అనే అంశాలపై తమ పాలనా అజెండాకు రూపకల్పన చేసి యువతరానికి పట్టం కట్టినట్టయింది. యువత ఓట్లు.. తొలి ఓటు వేయబోతున్న టీనేజర్ల ఓట్లు ఎటువెళతాయోనన్న ఆందోళన వైసీపీలో కొట్టొచ్చినట్టు కనబడుతోంది. యువత ఓట్లకు గాలం వేసేందుకు వైసీపీ కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

## ఐదేళ్లూ.. ఉపాధి ఉఫ్..

- చదువుకున్నా ఉపాధి లేదు... ఐదేళ్లూ నిర్వీర్యం
- ఒక్క ఐటీ ఉద్యోగమూ రాలేదు
- సాఫ్ట్‌వేర్ కొలువుకు బెంగళూరు, హైదరాబాద్
- విభజిత రాష్ట్రంలో ఐటీ కంపెనీల మాటే లేదు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

యువత ఆకాంక్ష ఒకటే.. ఉద్యోగం.. వారి కోరిక ఒకటే.. ఉపాధి.. ఐదేళ్లుగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూపులతోనే కాలం గడిచిపోయింది.సర్కారు కొలువులకు ప్రకటనలు లేవు. చదివినా నయాపైసా ఉపయోగం లేదు. ఐటీ చదివిన పిల్లల పరిస్థితి మరీ దారుణంగా మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్కటంటే ఒక్కటీ చెప్పుకోదగిన ఐటీ కంపెనీ రాష్ట్రానికి రాలేదు. చంద్రబాబు హయాంలో వచ్చిన ఐటీ కంపెనీలు సైతం మూతబడ్డాయి. హైదరాబాద్‌లో చంద్రబాబు నిర్మించిన హైటెక్ సిటీని తలచుకుంటూ యువత కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు అనేకం. ఐటీ చదివిన పిల్లలు కొలు వుల కోసం డిగ్రీ సర్టిఫికెట్లు బ్యాగులో పెట్టుకొని పొట్ట చేతపట్టుకొని బెంగళూరు, హైదరాబాద్‌కి వలస వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. ఉన్నతస్థాయి ఉద్యోగాలకు యువత కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతోంది. ఇంటి నుంచి డబ్బులు పంపించమని అడగడానికి డిగ్రీలు అడ్డొచ్చి నలిగిపోతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెగా డీఎస్సీ అంటూ సర్కారు దగా చేసింది. మరో వైపు పీజీలు చదివిన వాళ్లతోనూ జగన్ సర్కారు బంతాట ఆడుకొంది. షాపింగ్ మాల్స్ హోటళ్లు తదితర ప్రైవేటు ఉద్యోగాలు నెలకు రూ.10 వేల జీతంతో చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది.దీంతో యువత విసిగిపోయింది. తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ యువకులు 'ఫ్యాను' అంటే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ చదువులకు తగిన ఉపాధి చూపించే పాలకులు కావాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో ఎప్పుడూ ఈ ఐదేళ్ల మాదిరి దుస్థితి అనుభవించలేదని వాపోతున్నారు. కాస్త అటూఇటూ అయినా సర్కారీ కొలువులకు నోటిఫికేషన్లు వచ్చేవి.. ఐటీ చదివిన పిల్లలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు రాష్ట్రంలోనే దక్కేవని గుర్తు చేసుకుంటున్నారు. మరో వైపు చంద్రబాబు తీసుకొచ్చిన నైపుణ్య శిక్షణ (స్కిల్ డెవలప్ మెంట్) పడకేసింది.చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు నైపుణ్య శిక్షణ ఏర్పాటుచేసి వేలాది మంది వివిధ చేతివృత్తులు, ఉత్పత్తుల తయారీలో తర్ఫీదు ఇచ్చేవారు.యువతకు ఉపాధి లభించేది. అందువల్ల మళ్లీ అలాంటి రోజులు రావాలని యువత కోరుకుంటున్నారు. తొలిసారి ఓటు వేసే కొందరు తమ ఓటు రద్దుగా పోకూడదని, ఈ రాష్ట్రానికి మళ్లీ అన్యాయం జరగకూడదని ఆకాంక్షిస్తున్నారు.

### సమాజంలో మార్పు తెచ్చే నేతకే ఓటు



సమాజంలో మార్పు తెచ్చే నాయకుడికే నా తొలి ఓటు. చదువు పూర్తయినా యువతకు ఉద్యోగాలు లభించడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలి. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు తేవాలి. సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధిచేయాలి.
- సంగన ప్రియ, బీటెక్, పిఠాపురం

## ఇదీ యువగళం..

### ఉద్యోగావకాశాలకు..పక్క రాష్ట్రం వెళ్లా..



నా పేరు మౌనిక. గతేడాది ఇంజనీరింగ్ పూర్తిచేశా. ప్లేస్‌మెంట్లు లేక పక్క రాష్ట్రానికి శిక్షణకు వెళ్లా. అక్కడే ఉద్యోగాన్వేషణలో ఉన్నా.మన రాష్ట్రంలో నాలా చదువుకున్న వారికి ఉద్యోగావకాశాలు ఎక్కడు ఉన్నాయ్.. నాలో ఎంతో మంది పక్క రాష్ట్రంలో ఉంటున్నారు.. నా పేరు లహరిక.. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్నా. నాకంటే ముందు చదువుకున్న వారికి కూడా ఉద్యోగాలు లేవని తెలిసి బాధేసింది. చదువుకున్న వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు హామీ ఇచ్చింది టీడీపీయే. ఉద్యోగావకాశాలు కల్పించే వారినే ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది. - జి.మౌనిక, జి.లహరిక, అక్కాచెల్లెళ్లు, అమలాపురం

### భవిష్యత్తుకు భరోసా ఇచ్చేవారికే ఓటు



భవిష్యత్తుకు భరోసా కల్పించే వారికే నా ఓటేస్తా. ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రానికి ఆదాయం వచ్చే మార్గాలపై దృష్టి పెట్టాలి.ప్రజాప్రతినిధులు తప్పు చేస్తే శిక్షించేందుకు స్వతంత్ర వ్యవస్థ ఉండాలి.
- గుండారపు శ్యామ్, డిగ్రీ విద్యార్థి, చిట్టోడితోట, పిఠాపురం

### నా తొలి ఓటు.. మంచివ్యక్తికే..



సార్వత్రిక ఎన్నికల్లో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నా. నా ఓటు యువతకు ఉపాధి ఎవరైతే కల్పిస్తానంటారో వారికే వేస్తా. మంచి వ్యక్తిత్వం కలిగి ఉన్న నాయకుడు కావాల నేది నా ఆశ. తొలి ఓటు కాబట్టి ఓటు గుర్తుండిపోయేలా వేస్తా.
- గోపల విజయరాణి, తాడిమళ్ల, నిడదవోలు మండలం

### ఉపాధి కల్పించేవారికే ఓటు..



ఉచితాలేకాకుండా అభివృద్ధి చేసేవారికే ఓటువేయాలి. కేవలం ఉచిత పథకాలపై ఆధారపడితే పరాన్నజీవులుగా మారిపోతాం. ఉచిత పథకాలు ఆర్థికాభివృద్ధికి అవరోధం. ఉపాధి మార్గాల ద్వారానే అభివృద్ధి సాధ్యం.ఉపాధి కల్పించే వారికే నా ఓటు.
- నిమ్మకాయల రామ్‌చరణ్, ఇంజనీరింగ్, ముమ్మిడివరం

### సమాజంలో మార్పు రావాలి



అవినీతిరహిత పాలన అందించే వారినే పాలకులుగా ఎన్నుకోవాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం.నోటుకు ఓటు అమ్ముకుంటే ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతాం. దీని వల్ల పాలకుల్లో అవినీతి పెరుగుతుంది. ఓటర్లలో మార్పు వస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది.
- మట్టా విజయ, బీకాం విద్యార్థిని, ముమ్మిడివరం

### సంపదను మనమే సృష్టించుకోవాలి



మన సంపద మనమే సృష్టించుకునే దిశలో ఉండాలి.పాలకులు స్కిల్ డెవలప్ మెంట్ హబ్‌లు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలి. యువతరం ఉపాధి కల్పనకు కృషి చేసే వ్యక్తికే నా ఓటు వేస్తా. ఎవరు వచ్చినా యువతకు ఏదో ఒకటి చేయాలి.
- కడలి త్రిషాభవానీ, బీకాం, రాజుపాలెం, ముమ్మిడివరం

### వైసీపీ పాలనలో అంతా నిరుద్యోగులే..



వైసీపీ పాలనలో కంపెనీలు రాక చదువుకున్న యువత అంతా నిరుద్యోగులుగా మారారు. డిగ్రీ చదివి ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నా.ఏ ప్రభుత్వం వచ్చినా యువతకు ఉపాధి కల్పించి తమ కాళ్ల మీద తాము నిలబడేలా ప్రోత్సహించాలి.
- కమ్మంది సాయిభగవాన్, మల్లేపల్లి, గండేపల్లి మండలం

### సమాజంలో మార్పు తెచ్చే నేతకే ఓటు



సమాజ శ్రేయస్సుకు పాటుపడే వ్యక్తిని ఎన్నుకోవాలి.నిజాయితీగా ఓటు వేసి నీతిమంతులను ఎన్నుకుంటే సమాజానికి మేలు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తినే ఎన్నుకోవాలి. తద్వారా సుపరిపాలన సాధ్యమవుతుంది.
- విళ్ల శ్రీరేణుక, ఎంబీఏ విద్యార్థి, ముమ్మిడివరం



అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు అభినందన.. వృద్ధుడి ఆశీర్వాదం



తోగుమ్మిలో అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు రోడ్ షో

## ఐదేళ్ల పాలనలో దోచుకుతిన్న వైసీపీ

### కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు/తాళ్లపూడి, మే 9 : వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనపెట్టి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టీడీపీ, జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు మండలం తోగుమ్మి, తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామాల్లో గురువారం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరిల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. గజ్జరం గ్రామంలో సీనియర్ వైకాపా దళిత నాయకుడు కొప్పాక గోపి తన అనుచరులతో టీడీపీలో చేరారు. ఈ మేరకు కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గజ్జరం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు మద్దుకూరి సత్యనారాయణ (పెద్దబ్బులు) నివాసం వద్ద నుంచి భారీ మోటారు బైక్ ర్యాలీ చేశారు. మే 13వ తేదీన జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.కార్యక్రమంలో హీరో శివాజీ, అల్లూరి విక్రమాదిత్య, కాకర్ల వంశి,దండమూడి శేషు,గన్నిన సత్తిబాబు,కొర్లపాటి లక్ష్మణరావు(దత్తుడు), ఓలేటి హరేరాం, కాకర్ల సత్యేంద్ర, చంద్రాల శ్రీనివాస్, పూలపల్లి నాగరాజు, పూల పల్లి బాలకృష్ణ, గుడ్ల పోసిబాబు పాల్గొన్నారు.

### రేపటితో ప్రచారం ముగింపు : మాధవీలత

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు బుధవారం సాయంత్రం 6 గంటల వరకే ఉం దని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. ఈ మేరకు గురువారం రాత్రి ఆమె ఒక ప్రకటన జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ఎటువంటి ఎన్నికల ప్రచారాలు నిర్వహించ కూడదన్నారు. మే 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందన్నారు. 12,13వ తేదీల్లో పత్రికా ప్రకటనలకు కచ్చితంగాఅనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న హీరో శివాజీ తదితరులు

## లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం..

### ఎన్ఆర్ఐ టీడీపీ సమావేశంలో శివాజీ

కొవ్వూరు, మే 9: ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో వెస్టన్ దేశాల్లో లక్ష ఉద్యోగాలు అందించనున్నట్టు సినీ హీరో శివాజీ చెప్పారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్ఆర్ఐ టీడీపీ లక్ష ఉద్యోగాలు కల్పనే లక్ష్యం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విదేశాల్లో తాము కల్పించేవి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కావని, ఉపాధ్యాయ, వ్యవసాయ రంగంలో ఉద్యోగాలన్నారు. అక్కడికి వెళ్లేవారికి భాషకు ఇబ్బంది లేకుండా ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో 4 నెలలు శిక్షణ అందిస్తామన్నారు. ఏపీలో జాబ్ క్యాలెండర్ మర్చిపోతున్న తరుణంలో ఎన్ఆర్ఐ టీడీపీ నిరుద్యోగ యువతకు లక్ష ఉద్యోగాలు కల్పన కార్యక్రమానికి తాను వలంటీరుగా వచ్చానన్నారు. ఆసక్తి కలిగిన యువతీయువకులు ఎన్ఆర్ఐ టీడీపీ డాట్‌కామ్ స్లాష్ ఇంటర్నేషనల్ జాబ్స్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మే 13వ తేదీతో జగన్మోహనరెడ్డి ఖాళీ అయిపోతారని, ఇకనైనా సీబీఐ కేసులపై విచారణ చేపట్టాలని న్యాయమూర్తులను దేశ పౌరుడిగా కోరుతున్నానన్నారు. మే 13 తర్వాత జగన్ లండన్ వెళ్లిపోవడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. రాజమహేంద్రవరం పార్లమెంటు కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమారుడు హితేష్ మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు రాలేదని, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సీబీఎన్ ఫోరం సభ్యురాలు పాతూరి సునీత , ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు ఎం.అనీల్, సతీష్, వేమూరి అరవింద్, మీడియా కోఆర్డినేటర్ దొడ్డపనేని సాగర్, సూరపనేని చిన్న, బీవీ ముత్యాలరావు, దాయన రామకృష్ణ, మద్దిపట్ల సురేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను డీఎల్ఎస్ఏకు చెప్పండి

**చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో పీడీజే గంధం సునీత**



చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతున్న పీడీజే సునీత

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ(డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ గంధం సునీత సమావేశమయ్యారు. జూన్ 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలోని బాధితులకు తగు పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవడంపై చర్చిం చారు. పెం డింగ్‌లో ఉన్న సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి ఆ జాబితాను డీఎల్ఎస్ఏకి అందజేయాలని ఆమె ఆదేశించారు. అలాగే రాజీపడదగిన ఇతర కేసులను కూడా గుర్తించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు, జిల్లా అదనపు న్యాయమూర్తులు ఆర్.శివకు మార్, వైబీ నాయుడు, ఎం.మాధురి, ఆర్.శ్రీలత, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎ.కృష్ణ, జి.శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెరవలిలో ఓటర్ స్లిప్‌లు పంపిణీ

పెరవలి, మే 9: రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే నిమిత్తం ఓటర్లకు తమ పోలింగ్ బూత్‌ల వివరాలు తెలిపే స్లిప్‌లను ప్రభుత్వ సిబ్బంది ఇంటింటా పంపిణీ చేస్తున్నారు. అందులో ఓటరు పేరు, పోలింగ్ బూత్ నెంబరు, పోలింగ్ తేదీ వివరాలు నమోదై ఉన్నాయి.

## పెరవలిలో భారీ వర్షం



తీపర్రులో కురుస్తున్న వర్షం

పెరవలి, మే 9: మండలంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. కుండపోతగా కురిసిన వర్షంతో ఆయా గ్రామాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పంట పొలాల్లో నీరు నిలిచిపోయింది. ఆ తర్వాత యధావిధిగా ఎండ కాచింది.

## మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

దేవరపల్లి, మే 9: దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించగా నల్లజర్ల మండలం అనంతపల్లిలో 10 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు సీఐ కేవీస్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగా జడ్జిగా శ్రీధరరెడ్డి ఎన్నిక



శ్రీధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న టీకే విశ్వేశ్వరరెడ్డి

రాజమహేంద్రవరం కల్చరల్, మే 9: ఇంటర్నేషనల్ యోగా జడ్జిగా రాజమహేంద్రవరానికి చెందిన కర్రి నాగవెంకట శ్రీధరరెడ్డి ఎన్నికైనట్టు రాజమండ్రి స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీధరరెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వ రల్డ్ రికార్డులో స్థానం సంపాదించారని, ఆయన కుమార్తె హేమనిర్మల కూడా స్టేట్ యోగా జడ్జిగా ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారికి అభినంద నలు తెలుపుతూ శ్రీధరరెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. బహుకరించారు. శ్రీధరరెడ్డి మాట్లాడుతూ తమకు స్పోర్ట్స్ విషయంలో సహకరించిన విశ్వేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ యోగాను ఆరోగ్యం కోసమే గాక, ఒలింపిక్స్‌లో ఒక ఈవెంట్‌గా చేర్చే ఆలోచనలో ఉన్నారని, విద్యార్థులు యోగాలో అంతర్జాతీయంగా ఎదిగేలా శిక్షణ నిస్తున్నామన్నారు.

## 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశానికి మేలు'

దేవరపల్లి, మే 9: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశభవిష్యత్తు బాగుంటుందని, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని రాజమహేంద్ర వరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. యాదవోలు, చిన్నాయిగూడెం గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డుషో నిర్వహించారు. గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణం పూర్తవుతాయన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్‌లూథర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్‌బాబు, కె.శ్రీనివాస్, వెలగా రామకృష్ణ, విల్లూరి రమేష్, పాకా చిన్నబ్బాయి, కాకర్ల శ్రీహరిబాబు పాల్గొన్నారు.

## బాబు పాలనలోనే ప్రజలకు సమన్యాయం

**గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి**



గుళ్లపాడు ఎన్నికల ప్రచారంలో మద్దిపాటి

ద్వారకాతిరుమల, మే 9: జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు కూటమిని గెలిపించి, చంద్రన్న సంక్షేమ పాలనను అందుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారని టీడీపీ-జనసే-బీజేపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు బుట్టాయిగూడెం, గుళ్లపాడు, జి.కొత్తపల్లి ఎస్సీ కాల గొడుగుపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో ప్రజలకు చంద్రబాబు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. టీడీపీ కూటమికి ప్రజలు పట్టంగట్టాలని, చంద్రబాబు పాలనలోనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని భరోసా నిచ్చారు.

## కాంగ్రెస్‌తో రాష్ట్ర దిశ, దశ మారుతుంది

**ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు**



ఎన్నికల ప్రచారం చేస్తున్న గిడుగు రుద్రరాజు, లూథర్

గోపాలపురం, మే 9: రాష్ట్ర దిశ, దశ మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. మండలంలోని గోపవరం, చిట్యాల, పెద్దాపురం, గోపాలపురం, వాదాలకుంట, వెదుళ్లకుంట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎనలేని సేవలందించిందన్నారు. కిలో రూ.1 బియ్యం మొదలుకుని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, ఉపాధి హామీ చట్టం తదితర చట్టాలను అమలులోకి తెచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు కూడు, గూడు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశంలో మతకల్లోలాలు సృష్టించిన బీజేపీ మూడోసారి అధికారం తనదేనంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి తప్పుడు ప్రచారాలతో ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నారఽ అన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గ్రహించాలన్నారు. విభజ హామీలు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తవ్వాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్‌లూథర్, జ్యేష్ఠ సతీష్‌బాబు, శ్రీనివాస్, వెలగా రామకృష్ణ, మటపర్తి రామ్మోహనరావు, ఫ్రాన్సిస్, జి.రామానాయుడు పాల్గొన్నారు.

# రేపే గడువు



**సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఇక రెండురోజులే గడువు ఉంది. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6గంటలతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. తర్వాత అభ్యర్థులు కానీ, పార్టీలు కానీ ఎటువంటి ప్రచారం చేయకూడదు. 11వ తేదీ రాత్రి, 12వ తేదీ రాత్రి మరింత కీలకంగా మారనుంది. ఎక్కడ సమస్య ఉన్నా ఆ రెండు రాత్రులు చక్కబెట్టుకుంటారు.**

### రేపటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

- సాయంత్రం 6గంటల తర్వాత ప్రచారం నిషేధం
- 13న ఎన్నికల పోలింగ్
- ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్లేసిన ఉద్యోగులు
- రాజమండ్రి లోక్‌సభ బరిలో 12మంది
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 83మంది పోటీ
- జిల్లాలో మొత్తం 16,23,149మంది ఓటర్లు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికల బరిలో జిల్లాలో మొత్తం 95మంది అభ్యర్థులు ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మంచి జోష్‌మీద ఉంది. అధికార వైసీపీ మీద తీవ్ర వ్యతిరేకత ఉండడంతో అన్నివర్గాల ప్రజలు ఈ సారి కూటమి వైపు మొగ్గుచూపుతున్నారు. అధికార వైసీపీ జిల్లాలో చాలా చోట్ల నీరసపడిందనే చెప్పవచ్చు. ఈ సారి కాంగ్రెస్ తన బలాన్ని కొంతైనా పెంచుకోవాలనే ప్రయత్నంతో ప్రచార జోరు పెంచింది. ఇప్పటికే జిల్లాలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయడానికి పోటెత్తిన సంగతి తెలిసిందే.

### కూటమి ప్రచారం జోరు

జిల్లాలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రచారంలో ముందుంది. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజమహేంద్రవరం వచ్చి కూటమి అభ్యర్థుల కోసం ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇక టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా ఇప్పటికే ప్రచార ం చేసిన సంగతి తెలిసిందే. ఇక కూటమి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇక్కడే ఉండి విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఏడు నియోజకవర్గాల అభ్యర్థులతో కలసి రోడ్డుషోలు, ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆమె ఎన్టీఆర్ కూతురు కావడంతో మంచి స్పందనే వస్తోంది. కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు కలవడం, ఆయా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన పెద్దలు కూడా సహకరించడంతో కూటమి ప్రచారం జోరుగా సాగుతోంది. రాత్రి 9గంటల వరకూ మైక్ ప్రచారాలు కూడా సాగుతున్నాయి. డప్పుల చప్పుడు, మేళతాళాలు, కుటుంబ, బంధు, మిత్ర సపరివార సమేతంగా ప్రచారం హోరెత్తుతోంది.

● అధికార వైసీపీ తరపున స్టార్ క్యాంపెయినర్లు ఎవరూ లేరు. జగన్ ఒకసారి ఏసీ బస్సులో రోడ్డు నిర్వహించగా, కోరుకొండ సిద్ధం సభలో చప్పగా మాట్లాడారు. అభ్యర్థులు ఎవరి తంటాలు వారు పడుతున్నారు. వైసీపీ లోక్‌సభ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు తరపు ప్రచారం చేయడానికి స్టార్ క్యాంపెయినర్ ఒక్కరూ లేరు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి పీసీపీ మాజీ అధ్య క్షుడు గిడుగు రుద్రరాజు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆయన తరపున ఇప్పటికే పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి వంటివారితో పాటు ప్రముఖ కాంగ్రెస్ నేతలు కూడా ప్రచారం చేశారు. రాజమండ్రి సిటీలో కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి ఆదిరెడ్డి వాసు, వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ కంటే వేగం పెంచారు. రూరల్‌లో కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రచారం దద్దరిల్లిపోతోంది. వైసీపీ అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణు కంటే గోరంట్ల ప్రచారానికే మంచి స్పందన లభిస్తోంది. రాజానగరంలో కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా కంటే విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బత్తులకు ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి ప్రచారం బాగా కలసి వస్తోంది. అనపర్తిలో కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వేగం పెంచారు. ఆయన మొదట నుంచి ప్రజల్లోనే ఉన్నారు. బీజేపీ టికెట్ ఖరారైన తర్వాత ప్రచారం వేగం పెంచారు. కొవ్వూరులో కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, అక్కడి పెద్దల సహకారంతో వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు కంటే ముందంజలో ఉన్నారు. గోపాలపురంలో కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, మంత్రి తానేటి వనితను ప్రచారంలో వెనక్కినెట్టారు. నిడదవోలులో కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ అక్కడి వైసీపీ అభ్యర్థి శ్రీనివాసనాయుడు కంటే ప్రచారంలో ముందున్నారు.

### పోటీలో నిలిచింది వీరే..

రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో 12 మంది పోటీలో ఉండగా ప్రధాన పోటీ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, వైసీపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మధ్యే ఉండబోతోంది. రాజమండ్రి రూరల్‌లో బరిలో ఏడుగురు ఉన్నా, ప్రధాన పోటీ టీడీపీ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వైసీపీ అభ్యర్థి చెల్లుబోయిన వేణు మధ్యే ఉంటుంది. రాజమండ్రి సిటీ బరిలో 10మంది ఉన్నా, ప్రధాన పోటీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ మధ్యే ఉంటుంది. నిడదవోలు బరిలో 12మంది ఉన్నా, ప్రధాన పోటీ కూటమి జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్, వైసీపీ గెడ్డం శ్రీనివాసనాయుడు మధ్యే ఉంది. కొవ్వూరు బరిలో 11మంది ఉన్నా, ప్రధాన పోటీ కూటమి అభ్యర్థి ముప్పిడి వేంకటేశ్వరరావు, వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు మధ్యే ఉంది. గోపాలపురం బరిలో 10మంది ఉండగా ప్రధాన పోటీ కూటమి టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, వైసీపీ అభ్యర్థి తానేటి వనిత మధ్యే ఉంటుంది. అనపర్తి బరిలో 9 మంది ఉన్నా, ప్రధాన పోటీ కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ అభ్యర్థి సూర్యనారాయణరెడ్డి మధ్యే ఉంటుంది.




### రాజమండ్రి లోక్‌సభ బరిలో 12 మంది

రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం బరిలో 12 మంది పోటీలో ఉన్నట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, వైపీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, బీఎస్పీ అభ్యర్థి పరమట గణేశ్వరరావు, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అభ్యర్థి మేడా శ్రీనివాసరావు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి శింగులూరి మోహనరావు, స్వతంత్ర అభ్యర్థులు జల్లి బాలనవీన, బొమ్మనబోయిన వీఎస్ఆర్ మూర్తి, కురువెళ్ల భానుచందర్, డాక్టర్ మెడిసి రత్నారావు అలియాస్ వినయ్, సోళోపంతుల రాఘవేంద్రరావు పోటీలో ఉన్నారు.

### రాజమహేంద్రవరం సిటీలో 10మంది..

టీడీపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్, కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్, బీఎస్పీ అభ్యర్థి పరమట సురేఖ, జైభారత్ నేషనల్ అభ్యర్థి బహదూర్ షా కృష్ణ చైతన్య, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి మేడా శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి యనమదల మోహన బాబు, జనవాహిని అభ్యర్థి వేమన గణేష్, లిబరేషన్ కాంగ్రెస్ అభ్యర్థి వంగూరి విజయసత్య స్వతంత్ర అభ్యర్థి బేతాల వెంకటేశ్వరావు పోటీలో ఉన్నారు.



### రాజమహేంద్రవరం రూరల్‌లో ఏడుగురు..

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో ఏడుగురు బరిలో నిలిచారు. కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వైసీపీ అభ్యర్థి చెల్లుబోయిన వేణు, కాంగ్రెస్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్, బీఎస్పీ అభ్యర్థి కొండపల్లి సూరిబాబు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి దుగ్గిరాల శ్రీదేవి, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి మన్నవ రఘురామ్, స్వతంత్ర అభ్యర్థి చింతలపాటి పవన్‌కుమార్ పోటీలో ఉన్నారు.

### రాజానగరం నియోజకవర్గంలో 12మంది..

కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ (తండ్రి.. గంగారావు) వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా, కాంగ్రెస్ అభ్యర్థి ముంద్రు వెంకట శ్రీనివాస్( పెదబాబు), బీఎస్పీ అభ్యర్థి ఎల్లమిల్లి రవికుమార్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి భాస్కరరామం, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి బతుల బలరామకృష్ణ( తండ్రి, రామారావు), నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ (తండ్రి- శ్రీనివాసరావు), ఇండియన్ ప్రజాబంద్ పార్టీ అభ్యర్థి మద్దా వెంకట్రావు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి పి.సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థులు బర్రె ఆనందకుమార్, కుసుమే గాంధీ, బత్తుల వెంకటలక్ష్మి (భర్త సత్యమూర్తి) పోటీలో ఉన్నారు.

### గోపాలపురం నియోజకవర్గంలో 10మంది..

గోపాలపురం ఎస్సీ నియోజకవర్గంలో 10మంది బరిలో ఉన్నారు. కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, వైసీపీ అభ్యర్థి తానేటి వనిత, కాంగ్రెస్ అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్, బీఎస్పీ అభ్యర్థి సిర్రా భారతరావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి పెనుమాక వెంకటరత్నం, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి బాతుల వేణు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ములగాల శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థులు జొన్నకూటి బాబాజీరావు, దొడ్డిగర్ల నాగార్జున, ముక్కవల్లి వెంకటరమణ, రాపాక హరీష్‌కుమార్ పోటీలో ఉన్నారు.

### కొవ్వూరు నియోజకవర్గంలో 11మంది..

కొవ్వూరు నియోజకవర్గంలో 11మంది బరిలో ఉన్నారు. కూటమి అభ్యర్థి ముప్పిడి వేంకటేశ్వరావు, కాంగ్రెస్ అభ్యర్థి అరిగెల అరుణకుమారి, వైసీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొంతా శ్యామ్ రవిప్రకాష్, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముప్పిడి శేఖరబాబు, రాష్ట్రీ ప్రజాకాంగ్రెస్ అభ్యర్థి కొయ్య శేఖరబాబు, స్వతంత్ర అభ్యర్థులు ఓబా శ్రీకాంత్, ఆరుగోలను కమల, తాతపూడి సుజయ్‌ప్రవీణ్‌కుమార్, బొంతా కిశోర్ పోటీలో ఉన్నారు.

### నిడదవోలు నియోజకవర్గంలో 12మంది..

నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 12మంది బరిలో ఉన్నారు. కూటమి అభ్యర్థి కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్, వైసీపీ అభ్యర్థి గెడ్డం శ్రీనివాసరావు, కాంగ్రెస్ అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు, బీఎసీప అభ్యర్థి గుమ్మాపు చిత్రసేను, ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి కస్తూరి సత్యప్రసాద్, భారతీయ పిరమిడ్ పార్టీ అభ్యర్థి ముక్కామల అన్నవర ప్రసాద్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి పూలమాల వీరభద్రం, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంచర్ల హరి హనుమ వీర వెంకట నాగ సత్య పెద దుర్గేష్, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి కొట్యాడ దుర్గాప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులు అరిగెల సత్యవరప్రసాద్, గిద్దా శ్రీనివాసనాయుడు, గిద్దా వెంకటేశ్వరనాయుడు పోటీలో ఉన్నారు.

### అనపర్తి నియోజకవర్గంలో 9 మంది..

అనపర్తి నియోజకవర్గంలో 9 మంది బరిలో ఉన్నారు. కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ అభ్యర్థి సత్తి సూర్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లా శ్రీనివాసరావు, బీఎస్పీ అభ్యర్థి కొల్లం శ్రీను, అఖిల భారతీయ జనసంఘ్ అభ్యర్థి కొవ్వూరి శివానందరెడ్డి, జైభీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి లింగం గంగాధర్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సర్దార్ హుస్సేన్, స్వతంత్ర అభ్యర్థులు చెల్లే శ్రీను, పులగం సూర్రెడి పోటీలో ఉన్నారు.

## 13న వేతనంతో కూడిన సెలవు

రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రైవేటు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, అన్ని రకాల సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఎన్నికల పోలింగ్ రోజు ఈ నెల 13న వేతనముతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు జిల్లా సహాయ లేబర్ కమిషనర్ బీఎస్ఎం వలీ పేర్కొన్నారు. అందువల్ల ఆయా సంస్థలు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఎవరైనా ఈ నిబంధనను ఉల్లంఘిస్తే శిక్షార్హులని ఆయన చెప్పారు.

## ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకం

**ట్రైనీ ఐపీఎస్‌లతో కలెక్టర్**



రాజమహేంద్రవరం, మే 9(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమని ట్రైనీ ఐపీఎస్‌లతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత అన్నారు. ఎన్నికల నిమిత్తం జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్‌లు ఎస్పీ జగదీశ్‌తో కలిసి కలెక్టర్ మాధవీలతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల యంత్రాంగం, పోలీసు బందోబస్తు మధ్య సమన్వయం సాధించడం ముఖ్యమన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గనిర్దేశాలను కచ్చితంగా పాటించాలన్నారు. పలు నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు కేటాయిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

## జవహర్ వాకర్స్ క్లబ్ ఆర్థిక సహాయం


రాజమహేంద్రవరం కల్చరల్, మే 9: అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు జవహర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో వాటర్ బాటిల్స్ అమ్మే గంప కుమారస్వామి కుమార్తె ప్రత్యక్ష వర్ధినికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ చేయాల్సి ఉంది. అందుకు ఆర్థిక సాయంగా జవహర్ వాకర్స్ క్లబ్ నిధులు, సభ్యుల నుంచి సేకరించిన రూ.లక్ష విరాళాన్ని గురువారం ఉదయం కుమారస్వామికి అందజేశారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఉండ్రాజవరం, మే 9: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించాయి. ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ కుమార్తె ఈలి రంగ ప్రియ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో మోర్తలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రంగప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా ప్రతి ఒక్కరూ కూటమిని గెలిపించాలని కోరారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాచమళ్ల శ్రీనివాసరావు, పాల్గొన్నారు. వేలివెన్నులో సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు, దమ్మెన్నులో టీడీపీ నాయకుడు మట్టపర్తి అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**ఎన్నికల పోలీసు పరిశీలకుడు బలరామ్ మీనా**



కడియం, మే 9: ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ఓటింగ్ శాతం పెరగాలని ఎన్నికల పోలీసు పరిశీలకుడు బలరామ్ మీనా అన్నారు. గురువారం ఆయన మండలంలోని కడియం, బుర్రిలంక, మాధవరాయుడుపాలెం గ్రామాల్లో పోలింగ్‌బూత్‌లను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. మండలంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకు పోలీస్ శాఖ అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తోందన్నారు. పోలింగ్ విషయంలో ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సౌత్‌జోన్ డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్, సీఐ బి.తులసీధర్, ఎస్ఐ కృష్ణసాయి, సెక్టార్ అధికారి సుధీర్‌కుమార్, బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లోనుకావద్దు: సీఐ



శ్రీరంగపట్నంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ నాగమురళి

రాజానగరం(కోరుకొండ), మే 9: ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుకొండ సీఐ నాగమురళి కోరారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని శ్రీరంగపట్నంలో గురువారం ఆయన ఓటు హక్కు వినియోగం, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన వారంతా విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే రాజకీయం

**టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్**



జీడిగుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుర్గేష్ చిత్రంలో శేషారావు

నిడదవోలు, మే 9: రాజకీయమంటే దోచుకోవడం, దాచుకోవడం కాదని ప్రజలు ఇచ్చిన పదవితో వారికి సేవలు చేయడమేనని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం మండలంలోని జీడిగుంట, పెండ్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ దుర్గేష్‌కు గాజుగ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో తుమ్మూరి పెదశేషగిరి, డాక్టర్ డివి కృష్ణారావు, బూరుగుపల్లి శ్రీనివాస్, ఇంద్రగౌడ్ పాల్గొన్నారు.



ఖండవల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుర్గేష్

**పెరవలి:** మండంలోని ఖండవల్లిలో కందుల దుర్గేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి కక్ష సాధింపులు , స్వార్థపూరిత రాజకీయాలతో పాలన గడిపిందని, గాడిలో పెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో అతికాల శ్రీను, భూపతిరాజు రవి వర్మ, పిప్పర రవి, కంటిపూడి సూర్యనారాయణ, సలాద కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, హనుమంతు సుబ్రహ్మణ్యం, వాకలపూడి వీర్రాజు, కోటిపల్లి మురళీకృష్ణ పాల్గొన్నారు.